**విలేఖరులు కావలెను**

ప|త్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా ప|త్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సం|ప్రదించండి.. 9494184136


# జనసముద్రం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 సంచిక : 124 ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి పేజిలు : 08, వెల రూ. 2రూ/ మంగళవారం - 03 - డిసెంబర్- 2024

## అక్రమ వలసదార్ల కోసం పాక్ హోటల్‌కు రూ.1,860 కోట్లా



అక్రమ వలసదారులకు వసతి కల్పించేందుకు న్యూయార్క్‌లోని పాకిస్థాన్ ప్రభుత్వ హోటల్‌కు $ 220 మిలియన్లు (రూ.1860.40 కోట్లు) చెల్లించడాన్ని రిపబ్లికన్ పార్టీ నేత వివేక్ రామస్వామి తప్పుపట్టారు.

వాషింగ్టన్: అక్రమ వలసదారులకు వసతి కల్పించేందుకు న్యూయార్క్‌లోని పాకిస్థాన్ ప్రభుత్వ హోటల్‌కు $ 220 మిలియన్లు (రూ. 1860. 40 కోట్లు) చెల్లించడాన్ని రిపబ్లికన్ పార్టీ నేత వివేక్ రామస్వామి తప్పుపట్టారు. ఇటీవల అమెరికాకు చెందిన రచయిత జాన్ లెఫ్రే సోషల్ మీడియా వేదికగా పలు విమర్శలు చేశారు. మిగతా 2లో

## పొత్తు ప్రసక్తే లేదు.. ఢిల్లీలో ఒంటరి పోరుకు సిద్ధం

వచ్చే ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.



ఢిల్లీ: వచ్చే ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నిర్ణయం తీసుకొంది."ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పొత్తులకు దూరంగా ఉంటుంది. ఒంటరి పోరుకు సిద్ధం అవుతోంది" అని విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఆప్ అధినేత చేసిన మిగతా 2లో

## ప్రపంచం గుర్తించిన అవినీతి నేరాన్ని జగన్ మాత్రమే ఖండిస్తున్నారు



- జగన్ చేసిన రూ. 1,750 కోట్ల అవినీతిపై ఏసీబీ విచారణ జరపడం సముచితమని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు.
- ఈ అవినీతి ఇతర ప్రజా ప్రయోజనాలకు భిన్నంగా ఉన్నందున విచారణ జరపాలన్నారు.

అమరావతి: జగన్ చేసిన రూ. 1,750 కోట్ల అవినీతిపై ఏసీబీ విచారణ జరపడం సముచితమని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ అవినీతి ఇతర ప్రజా ప్రయోజనాలకు భిన్నంగా ఉన్నందున విచారణ జరపాలన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో జగనకు రూ. 1,750కోట్లు ముట్టాయని ఎఫ్బిఐ నివేదిక స్పష్టం చేసిందన్నారు. ఆయన వచ్చి మిగతా 2లో

## బతికే ఉందాం..
# మరో నలుగురిని బతికిద్దాం..

- తెలుగుదేశం కార్యకర్త శ్రీను ఆత్మహత్యపై మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో భావోద్వేగ పోస్టు చేశారు.
- 'ఈ అన్నకి ఒక్క మెసేజ్ చేయాలనిపించలేదా తమ్ముడు'
- అలా చేసుండాల్సింది కాదు తమ్ముడు.. ఐ మిస్ యూ
- వారికి అండగా ఉంటూ అన్నీ బాధ్యతల్ని నెరవేరుస్తానని భరోసా ఇచ్చారు

అమరావతి: తెలుగుదేశం కార్యకర్త శ్రీను ఆత్మహత్యపై మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో




అన్నా..
అన్నా..అని పిలుస్తూ ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయాలని మెసేజ్ చేసే శ్రీను తనకు ఆపద వస్తే ఒక్క మెసేజ్ చేయాలనిపించలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు.దిద్దలేని చాలా పెద్ద తప్పు చేశావు తమ్ముడు. ఐ మిస్ యూ అంటూ తన బాధను వ్యక్తపరిచారు.

భావోద్వేగ పోస్టు చేశారు. అన్నా.. అన్నా..అని పిలుస్తూ ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయాలని మెసేజ్ చేసే శ్రీను తనకు ఆపద వస్తే ఒక్క మెసేజ్ చేయాలనిపించలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. దిద్దలేని చాలా పెద్ద తప్పు చేశావు తమ్ముడు. ఐ మిస్ యూ అంటూ తన బాధను వ్యక్తపరిచారు. కష్టమేంటో కూడా అతడు చెప్పుకోలేదని లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఓ అన్నగా తానున్నానని.. వారికి అండగా ఉంటూ అన్నీ బాధ్యతల్ని నెరవేరుస్తానని భరోసా ఇచ్చారు

ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా కష్టసుఖాలను పంచుకుందాం అంటూ కార్యకర్తలకు లోకేశ్ పిలుపునిచ్చారు. సమస్యలను కుటుంబం, స్నేహితులు, బంధువులు, పార్టీలో హితులు.. ఎవరితోనైనా షేర్ చేసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని.. దయచేసి ఆత్మహత్య లాంటి తప్పుడు నిర్ణయాలు ఎవరూ తీసుకోవద్దని కోరారు. బతికే ఉందాం మరో నలుగురిని బతికిద్దాం అంటూ పిలుపునిచ్చారు. టీడీపీ కార్యకర్త, తన వీరాభిమాని శ్రీను మృతిపై ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆ సినిమా నిర్మాత, దర్శకుడిని
# ఎందుకు సన్మానించలేదు

**మాజీ సీఎం జగన్ , దర్శకుడు రాంగోపాల్ వర్మ లపై తీవ్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు.**
**అనాడు విర్రవీగిన రాంగోపాల్ వర్మ ఇప్పుడు భయపడి పారిపోయారని, జగన్ ప్రభుత్వం సహకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్‌లను కించపరిచేలా సినిమాలు తీశారని విమర్శించారు.**
**తన ట్విట్టర్లో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి పైశాచిక ఆనందం పొందారని, ఇప్పుడు కేసులకు భయపడి అడ్రెస్ లేకుండా దాక్కున్నారని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు.**



విజయవాడ: మాజీ సీఎం జగన్ , దర్శకుడు రాంగోపాల్ వర్మ లపై తీవ్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు. ఆదివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. అనాడు విర్రవీగిన రాంగోపాల్ వర్మ ఇప్పుడు భయపడి పారిపోయారని, జగన్ ప్రభుత్వం సహకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్‌లను కించపరిచేలా సినిమాలు తీశారని విమర్శించారు. తన ట్విట్టర్లో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి పైశాచిక ఆనందం పొందారని, ఇప్పుడు కేసులకు భయపడి అడ్రెస్ లేకుండా దాక్కున్నారని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు.రాంగోపాల్ వర్మకు దమ్ముంటే.. ధైర్యంగా నిలబడాలని.. అప్పుడు చేసింది కరెక్టు అని చెప్పాలని.. ఆనాడు రెచ్చిపోయి.. ఇప్పుడు దాక్కున్న వైసీపీ నేతలు కొడాలి నాని, వంశీ, అవినాష్‌ల గురించి సినిమా తీయాలని బుద్దా వెంకన్న డిమండ్ చేశారు. వర్మ సినిమాలకు సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఇప్పుడు కేసులు పెట్టడం

## పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలి



- పోలీస్ కిష్టన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
- తెలంగాణ మన ముదిరాజ్ ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరుడు పోలీసు కిష్టయ్యకు అసెంబ్లీ ముందున్న గన్పార్క్ అమరుల స్తూపం వద్ద ఈటల నివాళులు అర్పించారు.

హైదరాబాద్: పోలీస్ కిష్టన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ మన ముదిరాజ్ ఆధ్వర్యంలో మలిదశ మిగతా 2లో

## మతపరమైన ఉద్రిక్తతలపై
# తక్షణ చర్యలు తీసుకోండి

మాజీ సీఈసీ, ఢిల్లీ మాజీ ఎల్జీ సంతకం

దేశంలో పెరుగుతున్న మతపరమైన ఉద్రికత్తలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతూ ప్రముఖ విశ్రాంత ఐఏఎస్ అధికారులు, దౌత్యవేత్తలు, ప్రజాప్రతినిధుల బృందం ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాసింది.



న్యూఢిల్లీ, : దేశంలో పెరుగుతున్న మతపరమైన ఉద్రికత్తలను పరిష్కరించేందుకు మిగతా 2లో

## నీకు పరువెక్కడ ఉంది జగన్

- పరువు గురించి మాట్లాడే నైతక హక్కు, అర్హత వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డికి లేవు అని ఏపీ ఆక్వా కల్చర్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణా రెడ్డి విమర్శించారు.



అమరావతి: పరువు గురించి మాట్లాడే నైతక హక్కు, అర్హత వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డికి లేవు అని ఏపీ ఆక్వా కల్చర్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణా రెడ్డి విమర్శించారు. "రాష్ట్ర విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన నువ్వు నన్ను సన్మానించండని కోరడం ఏంటి జగన్మోహన్‌రెడ్డి. సోలార్ విద్యుత్ ధరలు రోజు రోజుకూ దిగజారిపోతుంటే నువ్వుమాత్రం యూనిట్ విద్యుత్ ధర రూ. 2. 49కు ఎందుకు ఒప్పందం కుదుర్చుకున్నావు. సెకీ అనేది ఇతర రాష్ట్రాలకు ఎందుకు లేఖ రాయలేదు.

## పన్నుల వసూలుపై మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు



మౌలిక వసతులు సమకూరాలంటే, పన్నుల వసూలు ముఖ్యమని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు.

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.

నెల్లూరు: మౌలిక వసతులు సమకూరాలంటే, పన్నుల వసూలు ముఖ్యమని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులతో మిగతా 2లో

## ఎన్ని కష్టాలు వచ్చినా
# హామీలు నెరవేర్చి తీరుతాం

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పాలమూరు జిల్లాలో పారుతున్న కృష్ణానదిని పట్టించుకోలేదని.. గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రాష్ట్రాన్ని కుదువపెట్టారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క ఆరోపించారు.

రైతు పండుగ సభలో ఆయన మాట్లాడా రు. కృష్ణా నీళ్లను పాల మూరుతో పాటు పక్కనున్న రంగారెడ్డి, నల్ల గొండ జిల్లాలకు ఇవ్వాలని ఆలో చన చేసింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమేని చెప్పారు.




మహబూబ్‌నగర్ : బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పాలమూరు జిల్లాలో పారుతున్న కృష్ణానదిని పట్టించుకోలేదని.. గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రాష్ట్రాన్ని కుదువపెట్టారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క ఆరోపించారు. రైతు పండుగ సభలో ఆయన మాట్లాడా రు. కృష్ణా నీళ్లను పాల మూరుతో పాటు పక్కనున్న రంగారెడ్డి, మిగతా 2లో

## వక్ఫ్ బోర్డు కమిటీ
# రద్దు దుర్మార్గం



**కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లో ప్రజలకిచ్చిన హామీలు తుంగలో తొక్కారంటూ మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మండిపడ్డారు.**
**కేవలం కక్ష సాధింపు చర్యలు మాత్రమే చంద్రబాబు సర్కార్‌లో కనిపిస్తోందని.. ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ధ్వజమెత్తారు.**

వైఎస్సార్ జిల్లా: కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లో ప్రజలకిచ్చిన హామీలు తుంగలో తొక్కారంటూ మిగతా 2లో



## మాదిగ కులాన్ని కించపరిచేలా మాట్లాడిన ఇరువురి పై ఎస్సీ, ఎస్ టి, అట్రాసిటి కేసు నమోదు చేయాలి: మాచర్ల రూబెన్.

జనసముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 2. పల్నాడు జిల్లా.

మాచర్ల పట్టణంలోని, మాచర్ల నియోజిక వర్గ ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల చిన విజయకుమార్ (రూబేన్) సోమవారం రోజు మాచర్ల ఎమ్మార్వో కి మాదిగ కులం పై దురుసుగా మాట్లాడిన ఇరువురిపై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు . మాచర్ల మండలంలో తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న యేసురాజు మాదిగ కులం వాడనుకొని, చెప్పులు శుభ్రం చేయాలని అంటూ, మాదిగ కులాన్ని కించపరుస్తూ మాట్లాడిన ఆవుల వెంకట్రామయ్య పై ఎస్సి, ఎస్ టి, అట్రాసిటి కేసు నమోదు చేయాలని, అదే విధంగా యేసురాజు, యాదవ కులానికి చెందినవాడై, మాదిగ కులం గురించి తక్కువగా మాట్లాడిన యేసురాజు పైనా, ఎస్సి, ఎస్ టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు..కావున తహసిల్దార్ మా యందు దయవుంచి సదరు విషయము పూర్తిగా విచారించి పై యిరువురిపై ఎస్ సి, ఎస్ టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని చిన విజయకుమార్ (రూబేన్) కోరారు.




## గిరిజన యువ సమ్మేళనం పోస్టర్ విడుదల

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,దేశంబర్2

భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ మరియు యువజన వ్యవహారాల క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా 16వ గిరిజన యువ సమ్మేళన కార్యక్రమాన్ని ఈనెల 6 నుండి 12వ తేదీ వరకు గీతంయూనివర్సిటీలో నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమానికి సంబంధించి గోడ పత్రికను గౌరవనీయులైన శ్రీమతి అనిత రాష్ట్ర హెూం మంత్రివర్యులు విశాఖపట్నం లోఆవిష్కరించారు



## జాతీయస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన మండాది విద్యార్థికి ఎమ్మెల్యే జూలకంటి అభినందనలు.

జన సముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 2. 68వ జాతీయస్థాయి వాలీబాల్ గేమ్స్ కు ఈనెల 10 .12.24 నుండి14.12.24 వరకు వారణాసిలో జరుగు పోటీలకు, మరియు ఈ నెల చివరి వారంలో 68వ జాతీయస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు, మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం మండాది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థి అయిన కాండ్రకొండ యువరాజ్ శేఖర్ ను స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సోమవారం రోజు దుస్సాలువా తో సన్మానించి అభినందించారు.



## రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందాలను మరియు కోలాట కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు.

జనసముద్రం న్యూస్ కారంపూడి డిసెంబర్ 2.

కారంపూడి పట్టణంలో మొన్నటి నుంచి ఐదు రోజులపాటు జరిగే పల్నాటి వీరుల ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు రాయబారం ఉత్సవంలో పాల్గొని, యుద్ధంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ అంకాలమ్మ గుడి, మరియు చెన్నకేశవ స్వామి దేవాలయాల్లో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రాహ్మ రెడ్డి, నరసరావుపేట శాసన సభ్యులు చదల వాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తో, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కోమెర దుర్గారావు కలసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది తదుపరి మూడవ రోజు నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందాలను మరియు కోలాట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలియజేశారు.

# వర్షంలోను ప్రజా దర్బార్ కు పోటెత్తిన ప్రజలు

**అధికారులు భూ సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**రాబోయే రెండు మూడు సంవత్సరాలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**ఎప్పుడూ లేని విధంగా గత ప్రభుత్వంలోనే అధిక భూసమస్యలు, ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దు**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ , డిసెంబర్ 2:-గత ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలపై రాబోయే రెండు మూడు సంవత్సరాలలో శాశ్విత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గం లో రాబోయే రెండు మూడు సంవత్సరాలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలకుల అన్యాయం అక్రమాల వల్ల పేద ప్రజలు ఎంతో నష్టపోయారని వారందరికీ త్వరలో న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని నియోజకవర్గాలలో ఆయా ఎమ్మెల్యేలు ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా రాష్ట్రాన్ని పట్టి పిలుస్తున్న సమస్య గత 5 సంవత్సరాలలో పాలకులు చేసిన దౌర్భాగ్యమైన పనులకు లక్షలాది మంది రైతులు భూములు కోల్పోయారన్నారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లెలో జరిగిన సంఘటన ఇప్పటికీ మన కళ్ళ ముందు కనబడుతుందన్నారు.ఇందులో వేరాది ఎకరాల భూమి ఫ్రీ హెూల్డ్ చేసి తమ అనుచరులకు తమ కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యులకు కట్టబెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరైతే నిజమైన రైతులు నష్టపోయారో అలాంటి వారందరికీ న్యాయం చేసేందుకు రెవెన్యూ సదస్సులు,, గ్రామసభలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వంలో అన్నదమ్ములకు సంబంధించిన భూములు మూడో వ్యక్తి పైన రాయించుకో వడం జరిగిందని అలాంటి సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందన్నారు.అప్పట్లో ప్రభుత్వ అధికారులను బెదిరించి ప్రభుత్వ భూమి, పోరంబోకు భూమి, పి ఓ టి భూమి ఏ ఇతర భూములను కూడా వదలకుండా గతంలో వారు ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన భూ సమస్యలపై ప్రజల గోడు వినలేకపోతున్నానన్నారు. భూములు కోల్పోయి కోర్టులకు వెళ్లనా న్యాయం జరగని వారికి ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ప్రతిరోజు ప్రజల నుంచి విన్నపాల స్వీకరించడం జరుగుతుందని ఇందులో 90 శాతం రెవెన్యూ సమస్యలు వస్తున్నాయన్నారు. ఏ నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి భూ సమస్యలు రాలేదని కేవలం గత ముఖ్యమంత్రి పాలనలోనే భూ సమస్యలు అధికంగా వచ్చాయన్నారు. ఇవన్నీ ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా పరిష్కరించి భూ బాధితులకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నరు. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో పాటు మండల నాయకులు యనమల మదన్ మోహన్, , రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్, జయ రాములు,ఆరిఫ్, బాబుల్ రెడ్డి, రామాంజనేయులు, కావలి ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, మండల నాయకులతో పాటు అన్ని గ్రామాలనాయకులు, అర్జీ దారులు, ప్రజలు పాల్గొన్నారు



## శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

జనసముద్రం న్యూస్ మాచర్ల రూరల్ డిసెంబర్ 2.మాచర్ల నియోజకవర్గం తుమృకోట గ్రామంలో నిన్న మాచర్ల శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. తుమృకోట గ్రామంలోని సెంటర్లో ఉన్న వేణుగోపాల స్వామి గుడిలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9:30 వరకు డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి సుమారుగా 290 మందికి పైగా వైద్యం అందించారు. రాత్రి సమయంలో వర్షం పడుతున్న కరెంటు పోయిన వైద్య శిబిరం నడిపించారు. బిపి షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా అందజేశారు. ఈ అవకాశాన్ని సజీవనం చేసుకున్న తుమృకోట గ్రామ ప్రజలు డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.



## శ్రీ ఆనంద ఆశ్రమంలో మార్గశిర శుద్ధ పోలి పాడ్యమి పూజలు ఘనంగా నిర్వహించారు



దొనకొండ డిసెంబర్ 02 జన సముద్రం: మండల కేంద్రంలో ఎన్టీఆర్ బొమ్మ సర్కిల్లో ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి శ్రీ కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు బిల్వార్చనలు నిర్వహించారు తదనంతరం శ్రీ మహాగణపతి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కి శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకాలు పడిపూజ కోటి దీపారాధనలు సహస్రదీపార్చనలు గోపూజ నిర్వహించి మహా నైవేద్యాలు సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమానికి ఉభయదాతలు దొనకొండ వాస్తవ్యులు మాడిశెట్టి నారాయణ పార్వతి మాడిశెట్టి పవన్ కుమార్ బాల కుమారి మాడిశెట్టి వెంకటేశ్వర్లు దుర్గాభవాని దంపతులు కార్యక్రమం జరిపించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి రమాదేవి దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి ఎటువంటి అసౌకర్యం జరగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ పురోహితులు మరి బాబు శర్మ గురుస్వాములు శరణం శెట్టి వెంకటరావు స్వామి ఎంపీపీ బోరిగుర్ల ఉషా మురళి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు




## జేబిఆర్ విక్టరీ" పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 2. పల్నాడు జిల్లా కారంపూడి లో జరుగుతున్న పల్నాటి వీరుల ఉత్సవాల్లో భాగంగా 3వ రోజైన చాపకూడు ఘట్టం అనంతరం పల్నాడు జిల్లా దుర్గి మండలం లోని ముటుకూరు గ్రామానికి చెందిన రచయిత పి.చంద్రశేఖర్ రచించిన “జేబిఆర్ విక్టరీ” అనే పుస్తకాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పొలిస్వర్గం సందర్భంగా కర్రి సత్తిరెడ్డి శ్రీమతి అనసూయ దంపతులు చేతులు మీదగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,డిసెంబర్: 02తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 38వరోజు మాలధారణ చేసిన స్వాములు కి పోలిస్వర్గం సందర్భంగా కర్రి సత్తిరెడ్డి శ్రీమతి అనసూయ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు, కర్రి సత్తిరెడ్డి శ్రీమతి అనసూయ వారి కుమారుడు కర్రి శ్రీనివాసరెడ్డి శ్రీమతి లీలా కుమారి వారి మనవళ్లు కర్రి సతీష్ రెడ్డి, కర్రి వెంకట రామాకృష్ణారెడ్డి, మరియు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉందిఅని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు..



## శ్రీ ఆనంద ఆశ్రమంలో మార్గశిర శుద్ధ పోలి పాడ్యమి పూజా కార్యక్రమం

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి స్థానిక దొనకొండ మండలంలోని అడ్డరోడ్డులో గల విరాట్ నగర్ ఆనంద ఆశ్రమంలో మార్గశిర శుద్ధ పోలి పాడ్యమి పూజలు నిర్వహించారు శ్రీ గోవిందమాంబ సమేత వీర బ్రహ్మేంద్రస్వామి వారికి శ్రీ కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు బిల్వార్చనలో నిర్వహించారు తదనంతరం శ్రీ మహాగణపతి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకాలు పడిపూజ కోటి దీపారాధనలు సహస్ర దీపార్చనలు గోపూజ నిర్వహించి మహా నైవేద్యాలు సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమానికి ఉభయ దాతలు దొనకొండ వాస్తవ్యులు మాడిశెట్టి నారాయణ పార్వతి మాడిశెట్టి పవన్ కుమార్ బాల కుమారి మాడిశెట్టి వెంకటేశ్వర్లు దుర్గ భవాని దంపతులు ఈ కార్యక్రమాన్ని జరిపించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వాకా వెంకట్ రెడ్డి రమాదేవి దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ పురోహితులు మనీ బాబు శర్మ గురుస్వాములు శరణం శెట్టి వెంకట్రావు స్వామి ఎంపీపీ బోరి గొర్లఉషా మురళి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు రావడం విశేషం



## విద్యార్థికి అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 2, వెల్దుర్తి.

ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు వారణాసిలో జరిగే 68వ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు, చివరి వారంలో 68వ జాతీయస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి యువరాజ్ శేఖర్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని నీ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు.

# పల్నాడు జిల్లా నూతన జిల్లా రెవెన్యూ అధికారి ఈ.మురళి కి ఘనసత్కారం

జనసముద్రం న్యూస్ మాచర్ల, డిసెంబర్ 2. ఇటీవల పల్నాడు జిల్లా, జిల్లా రెవిన్యూ అధికారి (%ణ=ా%) గా నూతనంగా బాధ్యతలు చేపట్టినఈ.మురళి ని సోమవారం రోజు అనగా ది.02-12-2024 నదళిత బహుజన సంక్షేమ సేవా సంఘం (%ణదీూూ%) ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి అంబేద్కర్ స్టాట్యూ, పూల బొకేలు అందజేస్తూ శాలువాలుతో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం (%ణదీూూ%) వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులుకుక్కు మూడి ప్రసాద్ మాట్లాడుతూపల్నాడు జిల్లాకు నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా ఈ. మురళి రావడం గర్వంగా ఉందని,గతంలో గురజాల రెవిన్యూ డివిజన్ లో %=ణూ% గా పనిచేసేన అనుభవం ఈ ప్రాంతం మీద ఉందని,పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, డిఆర్ఓ ఈ.మురళి ఈ పల్నాడు ప్రజల యొక్క మన్ననలను పొందారని,పల్నాడు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడం తోపాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే సమర్థవంతమైన యంగ్ డైనమిక్ కలెక్టర్పి.అరుణ్ బాబు, మరియు డిఆర్ఓఈ.మురళి పల్నాడు జిల్లాకు రావటం పట్ల జిల్లా వాసులంతా హర్షించదగ్గ విషయమని అన్నారు. పల్నాడు జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాలలో పెండింగులో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,అర్హులైన నిరుపేదలందరకు ఇండ్ల స్థలములు మంజూరు చేయాలని డి ఆర్ ఓ



దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పటం జరిగిందన్నారు.అభినందనలు తెలియజేసిన వారిలో దళిత ప్రజా ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతపల్లి లాజరు,హెచ్ టీవీ న్యూస్ అధినేత మెట్రో శ్యామ్, దళిత బహుజన మహిళలు షేక్ జహీరాభి,మానుపాటి రమణ,కోలా భ్యాలా ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల అయిదవ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

గోకవరం. జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2.

గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 ఏళ్ల క్రితం 1988-89 సంవత్సరంలో టెన్త్ క్లాస్ చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు ఉద్యోగరీత్యా,వ్యాపార రీత్యా వివిధ దేశాలలో,వివిధ రాష్ట్రాలలో స్థిరపడినవారు ఆదివారం గోకవరంలోని సూర్య ఫంక్షన్ హాల్లో అపూర్వ ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకుని సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట పాటలతో సందడి చేసి,పాఠశాలలో గడిపిన మధురస్మృతులను గుర్తు చేసుకొని, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.మెప్పెల్లి సుగుణ,యల్ చూడమణి, కొల్లి వెంకటేశ్వరావు పర్యవేక్షణలో అనేక రకాలైన ఆటల పోటీలు నిర్వహించి, మధురమైన స్వరంతో యాంకరింగ్ చేస్తూ సభికులను ఉత్తేజపరిచారు.ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళనకు విచ్చేసిన మిత్రులకు అల్పాహారం,రుచి కరమైన భోజనాలు ఏర్పాటు చేసిన అమెరికా దేశంలో ఉద్యోగ రిత్యా స్థిరపడిన రాయపు రెడ్డి జయ నాగేంద్ర ప్రసాద్ ను,గ్రూపులో ఉన్న సభ్యులు గజమాలతో,శాలువతో సన్మానించి సత్కరించారు,సాంస్కృతిక కార్యక్రమంలోనూ,ఆట పోటీల్లో గెలుపొందిన విజేతలకు కందుల బ్రదర్,గంగిశెట్టి మురళి, కాకుమాని సాంబ,పాలేపు మురళి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రూప్ డైనమిక్ లీడర్స్ అయినటువంటి దాసరి కాశీ విశ్వనాథ్, కందుల రమణమూర్తి, నాగులకొండ సుబ్బారావు,మెప్పెల్లి జయరాజు మాట్లాడుతూ మన గ్రూపులో ఎవరికైనా అనారోగ్యం ఏర్పడినప్పుడు, ఆర్థిక పరమైన ఇబ్బందులు కలిగినప్పుడు మీరు చూపిస్తున్న ప్రేమకు,ఆర్థిక



సహకారానికి అభినందనలు తెలియజేస్తూ, ఇక ముందు కూడా ఇట్టి రీతిగానే సహాయ సహకారాలు అందించాలని కోరారు. అంతేకాకుండా క్రమం తప్పకుండా ఐదు సంవత్సరాల నుంచి కలుసుకుంటున్నామని,వచ్చే సంవత్సరం కూడా రాజమండ్రి దానవాయిపేట లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నటువంటి గంటా వెంకన్న దొర ఆర్థిక సహాయంతో వచ్చే సంవత్సరం ఇట్టి రీతిగానే కలుసుకుంటామని తెలియజేశారు.అపూర్వ ఆత్మీయ సమ్మేళనకు విచ్చేసిన మిత్రులందరికీ రాయపు రెడ్డి జయ నాగేంద్ర ప్రసాద్ ఆర్థిక సహాయంతో కేటిల్ బహుమతిగా అందజేశారు.

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే

జన సముద్రం న్యూస్ చింతూరు డిసెంబర్ 02:ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతూరు కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే ను స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీ బీవీ)లో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్ర్యమంలో లో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో నిర్వహించిన సదస్సు లో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మల్లి శేఖర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవడం ఎంతో అవసరం అన్నారు. మనదేశం సాంకేతిక రంగంలో దూసుకుపోతుంది, యువత సాంకేతిక విద్య పట్ల మక్కువ కలిగి ఉండి, జీవితంలో ఉన్నత స్థానాలను అందిపుచ్చుకోవాలి అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ఉద్యోగం కావాలి అన్నా కంప్యూటర్ విజ్ఞానం తప్పని సరి అంటున్నారు కనుక బడి వయసునుండే కంప్యూటర్ నేర్చుకోవాలన్నారు. తదుపరి ఈ కార్యక్రమం నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు నూనె రమేష్ విద్యార్థులకు కంప్యూటర్ చరిత్ర మరియు కంప్యూటర్ విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేసి కంప్యూటర్ బేసిక్స్ పై అవగాహన తరగతి నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం




ప్రిన్సిపాల్ దేవరపల్లి రమాదేవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మా విద్యాలయంలో నిర్వహించడం ఎంతో ఉపయోగకరం అన్నారు, కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగం వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కె జి బీవీ విద్యార్థినులు అధ్యాపకులు పాల్గొన్నారు.


# గ్రామీణ రహదారులకు మహర్దశ

## సీసీ రోడ్ల నిర్మాణాలతో రూపురేఖలు మారనున్న గ్రామాలు

జనసముద్రం న్యూస్ రెంటచింతల, డిసెంబర్ 02.గత వైకాపా సర్కారు నిర్లక్ష్యపు నీడలో మసకబారిన గ్రామాలకు ప్రస్తుతం సీఎం చంద్రబాబు చొరవతో వెలుగులు నిండుతున్నాయి. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తోంది. రహదారుల దుస్థితికి మోక్షం లభిస్తోంది. గత ఐదేళ్లుగా వైకాపా పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఇప్పుడు ఐదు నెలల్లోనే ప్రగతి వైపు పరుగులు తీస్తున్నాయి. గత 2014-19 కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అప్పట్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి మండల కేంద్రాలతో పాటు మారుమూల గ్రామాల్లో సైతం పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లను నిర్మించారు. అనంతరం అధికారం చేపట్టిన జగన్ హయాంలో రోడ్ల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారు. గ్రామీణ రోడ్లకు, అంతర్గత రహదారుల్లో గుంతలకు కనీసం తట్టెడు మట్టిని కూడా వేయలేని దుస్థితిలో రాజ్యమేలారు. బురద, గుంతల మయంగా మారిన గ్రామాల రోడ్లు కూటమి ప్రభుత్వ చొరవతో సీసీ రహదారుల పనులతో రూపు రేఖలు మారుతున్నాయి. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ రహదారులు, డ్రైనేజీ కాల్వలు ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్దేశించడంతో పాటు నిధులు మంజూరు చేసింది. దీంతో మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. రెంటచింతలలోని చౌడమ్మ గుడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణం



రూ. 25 లక్షలతో, సుబ్బన్న తోటలోని వెంకటేశ్వర స్వామి గుడి వద్ద రహదారి నిర్మాణానికి రూ. 15 లక్షలతో, రెండు పవిత్ర దేవాలయాల మధ్య ఏళ్ల తరబడి దుర్గంధమయంగా ఉన్న రహదారిని సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మండల కేంద్రమైన రెంటచింతలలో దశాబ్దాల తరబడి ఎదుర్కొంటున్న రోడ్ల దుస్థితికి కూటమి ప్రభుత్వం పాలనలో పరిష్కారం లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## మానవత్వం చాటుకున్న

## ఏ యు డి ఏ చైర్మన్ వారి శ్రీమతి ముక్కా వరలక్ష్మి,

### 15000 నగదు మరియు దుప్పట్లు విరాళం

కాశీనగరం అప్పారావు సర్కిల్, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 02

రైల్వే కోడూరు నియోజకవర్గం పింగల్ తుఫాను, ప్రభావం చూపడంతో ఓ దివ్యాంగుడు ఇల్లును కోల్పోయాడు పింగల్ తుపాను ప్రభావం వల్ల ఇల్లు కూలిపోవడంతో ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు గ్రామపంచాయతీ ఐలరాజు పల్లె హరిజనవాడకు చెందిన దాసరి సుబ్రహ్మణ్యం, గంగయ్య, దాసరి సుబ్బమ్మ, దాసరి లక్ష్మీ నరసమ్మ వారి నివాసాల పై కప్పు కూలిపోవడంతో మరికొందరి ఇళ్లకు గోడలు నాని ప్రమాదకరంగా ఉండటాన్ని గమనించిన గ్రామ ప్రజలు అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా.రూపానంద రెడ్డి గారి ధర్మపత్ని శ్రీమతి ముక్కా వరలక్ష్మీ వారికి తెలపగా మానవత్వంతో మరుక్షణమే స్పందించి తక్షణము వారి నివాస స్థావరాలకు చేరుకుని పరిశీలించి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం మరియు చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని దుప్పట్లను పంపిణీ చేసి వారికి ప్రభుత్వ పక్కా ఇల్లు మంజూరు చేపించాలని అధికారులకు తెలపడం జరిగింది చిన్నఓరంపాడు గ్రామపంచాయతీ ఎన్డీఏ కూటమి నాయకులు మరియు ప్రజలు వారి వెంట ఉన్నారు



## కొయ్యలగూడెం చాంబర్ ఆఫ్

## కామర్స్ కి ఎంపిక అయిన నూతన కార్యవర్గ సభ్యులు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, డిసెంబర్ 02,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని, కొయ్యలగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన సభ్యుల ఎంపిక సోమవారం వాసవి ఆడిటోరియంలో నిర్వహించారు. ఇప్పటికే అధ్యక్షునిగా ఎంపికైన మద్దు మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇతర కార్యవర్గ సభ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివిధ వ్యాపార, వర్తక కేంద్రాలలోని అన్ని సామాజిక వర్గాల వారికి ఛాంబర్ లో ప్రాతినిధ్యం కల్పించామని మోహన్ తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా గొలిశెట్టి శ్రీనివాసరావు, కర్పూరం సత్యనారాయణ, నిమ్మ జగదీశ్వరరావు, బొమ్మ దుర్గ బాబు, చిరవూరిసాయి, నీలం వెంకటేశ్వరరావు, కంభం పాటి సత్యనారాయణ, గెడ్డం సత్యనారాయణ, గంటా లక్ష్మణరావు, నాయుడు లీలా కాంత్ తదితరులు నూతన కార్యవర్గంగా ఎంపికైన వారిలో ఉన్నారు.



## నామాల గుట్టపై అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచూరు నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2లి మండలంలోని నామాలగుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తిమ్మిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు చెల్లు గంగరాజు, గురు స్వాములు వెంకటేష్, సుధీర్ కుమార్, గంగాధర్ రాజు, బుజ్జి లు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి పూజాతి కార్యక్రమాలు నిర్వహించి, అయ్యప్ప మాలధారణ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రతి ఏడాది కార్తీక మాసం మొదలుకొని సంక్రాంతి వరకు నామాల గుట్టపై దాతల సహకారంతో అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి అన్నదానాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## కారు-బైకు ఢీ, ఒకరికి గాయాలు



జనసముద్రంన్యూస్, డిసెంబర్ 2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.కారు ను బైకు ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన వెల్దుర్తి మండలంలోని మండాది-బోదిలవీడు రోడ్డు లోని మండాది ఎంట్రన్స్ వద్ద జరిగింది. ఈ ప్రమాదం లో కండ్లకుంట గ్రామానికి చెందిన రాజబోయిన గోవిందు ఎడమ కాలుకి స్వల్ప గాయాలయ్యాయి. ఆయన్ని హుటాహుటిన మాచర్ల లోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. రత్నం నాయక్ కి చెందిన కారు ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది.



## షాది ఖానా నిర్మాణానికి స్థలం కేటాయించాలి.

## మంత్రి మండిపల్లిని కోరిన ముస్లిం మత పెద్దలు


లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2

లక్కిరెడ్డిపల్లి మండలంలో షాదీ ఖాన ఏర్పాటు చేయడానికి స్థలం మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన%డ% క్రీడ శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని షేక్ ఆరిఫ్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు కోరారు. అందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందిస్తూ షాది ఖానా నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. అందుకు అనుగుణంగా షేక్ ఆరిఫ్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు మంత్రివర్యులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హార్శ్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆరిష్ తో పాటు డాక్టర్ షఫీ నాయక్ సర్పార్జి షేక్ ముక్తర్ హమద్, సయద్ మసూద్, డీలర్ అన్వర్, నస్రుద్దీన్, బషీర్, సయ్యద్ ముక్తార్ అహ్మద్,రిజ్వాన్, ఫరీద్, అహ్మద్, అలీపిర్,మొదలగు మండల మైనార్టీ నాయకులు పాల్గొన్నారు



## సిసి రోడ్లును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2:- రాయచోటి మండలం మూలపల్లెలో 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సిసి రోడ్ల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు నాణ్యతతో చేపట్టాలని ఎక్కడైనా నాణ్యత లోపం కనిపించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## శ్రీశైలం పుణ్యక్షేత్రం భక్తజనం

జన సముద్రం న్యూస్ డిసెంబర్-2- 2024( నంద్యాల జిల్లా) శ్రీశైలం శ్రీశైల దేవస్థానంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చేటువంటి భక్తుల రద్దీ రోజురోజుకి పెరుగుతూ ఉన్నారు కార్తీక మాసం అయిపోయిన కానీ భక్తజనం స్వామి అమ్మవార దర్శనానికి అయ్యప్ప స్వామి భక్తులు శివ స్వామి భక్తులు రద్దీ పెరుగుతుంది




## బాల్య వివాహాలలో మన రాష్ట్రం రెండవ స్థానం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, డిసెంబర్ 02,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో కిరణ్ కుమార్ బాలిక వివాహాల విషయంలో మన రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో ఉంది అని ఎంపీడీవో కే కిరణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కిశోరి బాలికా వికాసం (2.0) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగం చేశారు. ప్రభుత్వం కిశోరి బాలికా వికాసం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇందులో 11 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల కౌమార బాలికలకు అవగాహన కల్పించాలని, పెళ్లి మాత్రమే కాదు నిశ్చితార్థం కూడా తీవ్రమైన నేరంగా పరిగణింపబడుతుంది అని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏదైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే కాల్ సెంటర్ నంబర్ 1098కి తెలియజేయాలన్నారు. బాల్య వివాహ నిషేధం, ఆత్మరక్షణ, జీవనోపాధి అవకాశాలు, లింగ పక్షపాతం, పోషకాహారం మరియు ఆరోగ్యం, విద్య ఋతు సంబంధ హైజెనిక్, లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా, డ్రాపౌట్స్ బాలికలను గుర్తింపు తదితర అంశాలపై అధికారులకు సిబ్బందికి వివరించారు. ఈఓఆర్డి జి సతీష్, ఎంఈఓ జె సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



## బరల్ గ్రౌండ్ కబ్జాపై మైనారిటీల ఆందోళన

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, డిసెంబర్ 02,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం , రాజవరం గ్రామంలో స్మశాన వాటిక వద్ద ఆందోళన చేస్తున్న మైనారిటీలు, రాజవరం పంచాయతీలోని స్మశాన వాటిక కబ్జాకి గురి అవుతోంది అంటూ మైనారిటీలు సోమవారం ఆందోళన నిర్వహించారు. నూర్ భాషా దూదేకుల స్మశాన వాటిక ముఫై మూడు సెంట్లు ఉండేదని అన్నారు. ఐతే ఇప్పుడు క్రమేపీ కబ్జాకి గురి అవుతుందన్నారు. ఊర్లోని మురుగునీరు బరల్ గ్రౌండ్ లోకి రావడంతో తీవ్ర దుర్గంధం వ్యాపిస్తుందని దీనివల్ల బరేల్ గ్రౌండ్లో చేసే కార్యక్రమాలకు విఘాతం కలుగుతుందన్నారు. సీసీ డ్రైన్ నిర్మించమని అదేవిధంగా గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేయమని కోరుకుంటున్నా ఉపయోగం లేకుండా పోయింది అని సంఘ అధ్యక్షులు షేక్ మీరా సాహెబ్ అన్నారు. స్పందనలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని మురుగునీరు వ్యవస్థ ఉండడం వలన స్మశానం లోకి వచ్చే జంతువుల వలన పవిత్రతకు భంగం వాటిల్లుతోందన్నారు. స్మశాన వాటికకు కేటాయించి అభివృద్ధి చేయాలనీ సంఘ సభ్యులు కోరారు. షేక్ మస్తాన్ వలీ, ఎస్ హర్షద్, తదితరులు పాల్గొన్నారు.



## పల్నాటి వీరుల ఉత్సవాల్లో పాల్గొన్న కొమెర

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 2, కారంపూడి. పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో మొన్నటి నుంచి ఐదు రోజులపాటు జరిగే పల్నాటి వీరుల ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు రాయబారం, చాపకూడు ఉత్సవాల్లో పాల్గొని యుద్ధంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ అంకాలమ్మ గుడి మరియు చెన్నకేశవ స్వామి దేవాలయాల్లో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద్ బాబు, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు , మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తో కలిసి మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తదుపరి మూడవ రోజు నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందాలు మరియు కోలాట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి, మాచర్ల ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ప్రపంచానికి ఆదర్శం

### పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి

కాశీనగరం అప్పారావు సర్కిల్ జనసముద్రం డిసెంబర్ 0 2 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం స్థాపించి ఎన్నో లక్షల మంది ఆకలి తీర్చిన గొప్ప హృదయం కలిగిన పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి జాతీయ స్థాయిలో దివ్యాంగుల సంఘాన్ని రిజిస్టర్ చేయించి జాతీయ అధ్యక్షులుగా, రాష్ట్రస్థాయిలో దివ్యాంగుల సంఘాన్ని రిజిస్టర్ చేయించి రాష్ట్ర అధ్యక్షులుగాను కొనసాగుతూ ఎంతోమంది పేదలను ఎన్నో రకాలుగా ఆదుకుంటూ పేద కుటుంబంలో యువతులకు వివాహ ఖర్చుల నిమిత్తం నగదును అందిస్తూ నిత్యవసర సరుకులు అందిస్తూ పేద కుటుంబానికి ఇబ్బందులలో ఉన్న కుటుంబాలను గుర్తించి ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందిస్తూ నూతన వస్త్రాలు అందిస్తూ పేద కుటుంబాలలో ఎవరైనా కుటుంబపెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి దహన సంస్కారాలకు నగదు సహాయమందిస్తూ 2011 సంవత్సరము నుండి సేవే దైవం సేవే మార్గం మానవ సేవ మాధవ సేవ మానవత్వం మన అందరిదీ అను నినాదాలు పైన నిత్యము పేద ప్రజలకు సహాయం అందిస్తూ ఎంతోమంది దాతలను సంప్రదిస్తూ దాతల ద్వారా స్వయంగా బాధితులకు సహాయం అందజేస్తూ ఇతర దేశాలలో కూడా ఇబ్బందుల్లో ఉన్న పేదవారిని గుర్తిస్తూ ఆ ప్రాంతం వారిని సంప్రదిస్తూ వారికి సహాయం అందజేస్తూ రాష్ట్రస్థాయిలోనూ జాతీయస్థాయిలోనూ గ్రామస్థాయిలో జిల్లా స్థాయిలో మండల స్థాయిలోనూ ఎన్నో ఉత్తమ సేవ అవార్డులను ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్న మాన్యశ్రీ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రపంచ దేశాలకే ఆదర్శమని మేధావులు సంపన్నులు తెలుపుచున్నారు ఎన్నో పేద కుటుంబాలలో విద్యకు దూరంగా ఉన్న విద్యార్థులను గుర్తించి ఆ తల్లిదండ్రులకు ఒప్పించి మెప్పించి పేద పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ ఎంతోమంది అటవీ ప్రాంతాలలో తోటలలో నివాసాలు ఉంటూ బలహీన వర్గాలకు చెందిన ఆ కుటుంబ పిల్లలను వారి తల్లిదండ్రుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తూ విద్యా సామాగ్రిని విద్యార్థులకు నూతన వస్త్రాలను మరియు వారి తల్లిదండ్రులకు కుటుంబానికి సరిపడా నిత్యవసర సరుకులను అందజేస్తూ పుట్టుకతోనే దివ్యాంగు తనం గలిగిన వారు పక్కవారితో సమానంగా ఎందులోనూ తక్కువ కాదంటూ వారి యొక్క తెలివితేటలను ఉపయోగిస్తూ డిగ్రీ వరకు ప్రభుత్వ కళాశాలలో చదివి ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ అష్ట కష్టాలతో డిగ్రీ వరకు చదువుకున్న పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం స్థాపించి లక్షలాదిమంది ఆకలి తీరుస్తూ అన్ని ప్రాంతాల నుండి పుట్టినరోజులు పెళ్లిరోజులు అలా ఏవైనా శుభకార్యాలు జరుపుకోవాలని తలచిన వారికి జీవనజ్యోతి ఆనంద నిలయం ద్వారా ఆకలి తీర్చే గొప్ప అవకాశం కల్పిస్తున్నామని తెలుపుతూ దాతల ద్వారా నిత్యవసర సరుకులను నిత్యవసర సరుకులను అన్నదానమునకు అవసరమగు నిత్యవసర సరుకులను తెప్పించుకుంటూ శాశ్వత నిత్య అన్నదాన జరిపిస్తూ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి డబ్బు అవసరం ఉంటుంది కానీ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునకు డబ్బు అవసరమలేదు కులము అవసరము లేదు మతం అవసరమలేదు ప్రాంతం అవసరం లేదు అంటూ ఎన్నో మార్లు పత్రికా రంగానికి ఎలక్ట్రానిక్ మీడియా రంగానికి తెలియజేస్తూ నగదు అవసరము లేని ప్రాంతంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం స్థాపించిన పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రపంచానికి ఆదర్శంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఎంతోమంది ఆ ప్రాంతంలో ఆకలి తీర్చుకుంటున్న వారు పదే పదే తెలుపుతున్నారు నేడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




ప్రపంచానికి ఆదర్శంగా దివ్యాంగు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆదర్శం అని ఆ ప్రాంతాలలో ఆకలి తీర్చుకుంటున్న మేధావులు పెద్దలు ఎంతోమంది పేద ప్రజలు పదేపదే మాట్లాడడం ఆ మాటలకు ప్రజలు పేదలు వింటున్నవారు ఎంతో ఆనంద పడుతున్నారు ప్రతి 1,000 మందిలో ఒక్కరికే ఎలాంటి దయాదాతృ హృదయం తో మానవత్వం చాటుకుని అవకాశం ఉంటుందని తెలుపుతున్నారు ఎంతోమంది గ్రామస్థాయి అధికారుల నుండి రాష్ట్రస్థాయి అధికారుల వరకు స్వయంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామిని ప్రశంసించిన దాఖలాలు కో కొల్లలు అంటున్న ఆ ప్రాంతం వాసులు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఒక ఆదర్శం అని ప్రపంచానికి ఆదర్శమని ఆ ప్రాంతాలలో ఆకలి తీర్చుకుంటున్న వారు ప్రత్యేకంగా పదేపదే తెలుపుతున్నారు.

## శ్రీ వీర అంకాలమ్మ తల్లి ఆశీస్సులతో అన్నదాన కార్యక్రమం



జన సముద్రం న్యూస్, డిసెంబర్ 2, కారంపూడి. జైచెన్నకేశవ జై జై చెన్నకేశవ శ్రీ వీర అంకాలమ్మ తల్లి ఆశీస్సులతో జై వాసవి జై జై వాసవి 03.12.2024 కొడిపోరు తిరునాళ్ళ సందర్భంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం గాంధీ బొమ్మ సెంటర్లో జరుగును. సమయం మధ్యాహ్నం 12 గంటలకు. కావున వీర్ల తిరునాళ్ళకి విచ్చేసిన యాత్రికులు, వీరాచారవంతులు, భక్తజనులు, కారంపూడి మండల ప్రజలు, వ్యాపార వర్గాల వారు, ఆర్యవైశ్య సంఘాల అందరూ పాల్గొని అన్నప్రసాద భోజనాలు పంపిణీల పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది నారాయణ సేవలో పాల్గొనవలసిందిగా భవిరిశెట్టి రామారావు కోరడమైనది.

## నారాయణ కాలేజీలో
## గిరిజన విద్యార్థి భానోత్ తనుష్ ఆత్మహత్య?




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (డిసెంబర్.02)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-కళాశాల యజమాన్యం వేధింపులతో మరో ఇంటర్ విద్యార్థి బలయ్యాడు.పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ లోని నారాయణ కళాశాలలో సోమవారం సాయంత్రం ఇంటర్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కళాశాల సమీపం లోని ఓ ప్రైవేటు నర్సింగ్ హోమ్ తరలించగా విద్యార్థి అప్పటికే మృతి చెందాడని చెప్పడంతో విషయం వెలుగు లోకి రాకుండా యాజమాన్యం చాకచక్యంగా విద్యార్థి మృ తదహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలిం చినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలము గుర్రాల దండి - పెద్ద పలుగు తండా గ్రామ పం చాయతీ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న భానోత్ తనుష్ నా యక్ (16) అలియాస్ టింకు సోమవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో బాత్రూంకని వెళ్లి బయటికి రావడం ఆలస్యం కావడం తో తోటి విద్యార్థులు గమనించి వెళ్లి చూడగా టింకు ఉరివేసుకొని ఉన్నట్లు సమాచారం.విషయం తెలుసుకున్న యాజమాన్యం హుటా హుటిన విద్యార్థిని సమీప ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.అప్పటికే విద్యార్థి మృతి చెందాడని తెలియడంతో విద్యార్థి బంధువులకు,తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.అయితే యాజమాన్యం వేధింపుల కారణంగానే తమ కుమారుడు చనిపోయాడని తల్లిదండ్రులు బంధువులు ఆరోపిస్తున్నారు.కళాశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ముందస్తుగా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయించారు.



## మట్టిఖర్చుల నిమత్తం ఆర్థిక సహాయం..

జన సముద్రం న్యూస్ రెంటచింతల, డిసెంబర్ 2.

మండల కేంద్రమైన రెంటచింతలలోని అంబేద్కర్ కాలనిలో వుంటున్న పారిశుధ్యకార్మికుడు బొల్లం పలి దావీదు సోమవారం ఉదయం మృతి చెందారు. మట్టి ఖర్చుల నిమిత్తం టీడీపీ నేతలు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొంటు సుమంత్ రెడ్డి, పీహెచ్సీ మాజీ చైర్మన్ బొడపాటి రామకృష్ణ తదితరులు రూ.10 వేల నగదు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పెద సామ్యేల్, మామిడి ఐజక్, జానయ్య, దళిత నేతలు పాల్గొన్నారు.



## సమానత్వం చాటేలా చాపకుడు కార్యక్రమం

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 2, కారంపూడి.

పల్నాడు జిల్లా కారంపూడి లో జరుగుతున్న పల్నాటి వీరుల ఉత్సవాల్లో భాగంగా అతి ముఖ్యమైన ఘట్టం చాపకుడు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల నరసరావుపేట గన్నవరం ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, అరవింద్ బాబు, యార్లగడ్డ వెంకట్రావు, టిడిపి జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ , జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, కలెక్టర్ అరుణ్ బాబు, డొక్కా మాణిక్య వరప్రసాద్ హాజరయ్యారు. ఆనాడు పల్నాటి బ్రహ్మనాయుడు ప్రారంభించిన చాపకూడు సిద్ధాంతాన్ని వీరు ప్రారంభించారు. అందరూ సమానమే అంటూ కలిసి భోజనం చేశారు.



## మాతృదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆర్థిక సహాయం

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 2 :- మండలంలోని రాపల్లి గ్రామం ఎస్సీ కాలని లో చాలా పేద కుటుంబానికి చెందిన మోదుగు రాంబాబు కి, పక్షవాతం రావడం వల్ల ఇతనికి నెలసరి మందుల నిమిత్తం మాతృదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ జి.మహేష్ రెడ్డి, సంస్థ కో ఆర్డినేటర్ బి పృథ్వీరాజ్ పాల్గొనడం జరిగింది.



## కాట్రపల్లి లో మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

(జనసముద్రం న్యూస్ కరీంనగర్) కాట్రపల్లి గ్రామంలో జయన్న ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో ఉచిత కంటి పరీక్షలు మరియు అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి చుట్టుపక్కల 6 గ్రామాల నుండి గ్రామస్తులు కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి కి కాట్రపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాసగోని నిరోషాకిరణ్ కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## సాంఘిక సంక్షేమ గురుకుల్ హాస్టల్ అకస్మిత తనిఖీ చేసిన ఎమ్మెల్యే... కుంభం

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిః భువనగిరి పట్టణం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ ను ఆర్డీవో తో కలసి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మీరు మంచి విద్యను నేర్చుకొని మీ తల్లి తండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని కోరారు. హాస్టల్ లో టాయిలెట్స్ ను వంట గదిని సందర్శించారు బోజనం ఎలా ఉందని విధ్యార్థులను అడిగి తెలుసుకున్నారు విధార్థులు స్పందిస్తూ చాలా భాగుందని తెలిపారు.విద్యార్థులతో కలిసి బోజనం చేసారు గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ పభుత్వం సీయం రేవంత్ రెడ్డి గారు నాణ్యమైన బోజనం విధ్యార్థులకు అందిస్తున్నారని అన్నారు.విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్నా నాకు నేరుగా చెప్పవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, అవేజ్ ఛిస్తి, మరిచెర్ల కృష్ణ యాదవ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఫకీర్ కొండల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రేఖ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కీర్తిశేషులు బంగారు హేమంత్ కుమార్ పేరున అన్నదాన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3 నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్

హుజూర్నగర్ కేంద్రంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జిప్సీ అనాథ శరణాలయంలో కీర్తిశేషులు బంగారు హేమంత్ కుమార్ బంగారు రవికుమార్ పద్మజ వారి జ్ఞాపకార్థం ఈరోజు 2-12-2024 న ఒక రోజు మొత్తం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారుఇట్టి కార్యక్రమం నందు రవికుమార్ అన్నగారైన బంగారు రమేష్ బాబు శైలజ స్నేహితులు. జీవి శ్రీనివాస్ పద్మజా మరియు మా శెట్టి కృష్ణయ్య గూండా రాంప్రసాద్ నర్సిరెడ్డి ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి బొడ్డు రమేష్ బాబు పాల్గొన్నారు



## సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలి-: జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 2

సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని జన్నారం పోలీసులు సూచించారు. సోమవారం జన్నారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రజలకు, ఆటో డ్రైవర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రతి డ్రైవర్ విధిగా లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్ కాగితాలు వెంట ఉంచుకోవాలన్నారు.



## అడవులలో నిప్పు పెట్టవద్దు-: జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 2

అడవులలో అగ్ని ప్రమాదాలు చెలరేగితే చెట్లకు, వన్యప్రాణులకు ముప్పు ఉంటుందని జన్నారం అటవీ రేంజ్ అధికారులు అన్నారు. సోమవారం ఉదయం జన్నారం అటవీ రేంజ్ లోని తాళ్లపేట, జన్నారం పరిధిలో ఉన్న పలు ఆదివాసి గిరిజన గ్రామాలలో ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అడవులలో నిప్పు పెట్టడం వల్ల చెట్లు, వన్యప్రాణులు చనిపోయే అవకాశం ఉందని, వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పద్మనాయక ఫంక్షన్ హాల్ కోసం కబ్జాచేసిన భూమిని ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలి.

## స్వాదినం చేసుకున్న భూమిని గురుకులాలు, హాస్టల్స్ విద్యార్థుల కోసం కేటాయించాలి.



(జనసముద్రం న్యూస్ కరీంనగర్) ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి పద్మనాయక ఫంక్షన్ హాల్ స్ పై పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ పద్మనాయక ఫంక్షన్ హాల్ ఏలాంటి నిర్మాణ అనుమతులు లేవని ఆరోపించారు. దీనపై రెవిన్యూ, నగరపాలక సంస్థ అధికారులతో ఈ భూమి పై సమగ్ర విచారణ చేయగలరని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వ భూమి అని తెలితే తక్షణమే ఈ భూమిని అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ గురుకులాలకు, హాస్టల్స్ విద్యార్థులకు స్వంత భవనాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న పద్మనాయక ఫంక్షన్ హాల్ లు గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఫంక్షన్ హాల్స్ నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ ఫంక్షన్ హాల్ కు నగరపాలక సంస్థ నుండి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవు. ప్రభుత్వ భూమిని కొన్ని సంవత్సరాలు గా కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్న ఫంక్షన్ హాల్ లకు గౌరవ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ నిధుల నుండి 30లక్షలు కేటాయించడం అన్యాయం అన్నారు. తక్షణమే ఈ నిధులను వెనక్కు తీసుకోవాలని కోరారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ కు మూడు హాల్స్ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మూడు హాల్స్ కు పార్కింగ్ స్థలం లేదు. ఫంక్షన్ హాల్కు పర్మిషన్, పార్కింగ్ స్థలం, ఫైర్ సేఫ్టీ వంటివి ఏమి లేవని అన్నారు. కానీ ఇవి ఏవి పట్టించుకోకుండానే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు కేటాయించి పునరుద్ధరణ పనులు చేపట్టడం పట్ల అధికారుల తీరు పై అనేక అనుమానాలు వస్తున్నాయి అని అన్నారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ నిర్మాణం అనుమతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ పై రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమగ్ర విచారణ చేయించాలని , ప్రభుత్వ భూమి అని తేలితే తక్షణమే ఆ భూమిని జిల్లాలో అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ గురుకులాలకు లేదా హాస్టల్స్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్, బద్రినేత, నాయకులు మహేష్, రాము పాల్గొన్నారు

# టిడిపిలో చేరిన డి ఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభం



జనసముద్రం దినపత్రిక, డిసెంబర్ 2, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని తాండూరు మండలంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మని రామ్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో టిడిపి మండల ఇన్చార్జిగా దాసరి శ్రీనివాస్(డిఎస్) ను నియమించి సభ్యత్వం అందజేశారు. అనంతరం ఇన్చార్జి లిదాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ పత్రిక రంగంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాపై ఎన్ని కుట్రలు పన్నిన పటాపంచలు చేసి రాజకీయ జీవితంలోకి అడుగు పెట్టానని గతంలో మా తండ్రి హయాం నుండి టిడిపిలో కొనసాగామని నేడు సొంతగూటికి చేరుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.గతంలో టిడిపిలో పనిచేసిన అనుభవంతో పాటు పత్రికా రంగంలో కూడా రాణించామన్నారు. ఎన్టీఆర్ హయాం నుండి నేటి వరకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయంటే కేవలం టిడిపి పార్టీ అని అన్నారు.జనతా వస్త్రాలు,డ్వాక్రా సంఘాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం సబ్సిడీ గ్యాస్, విద్యార్థులకు సైకిళ్లు, ప్రజల వద్దకు పాలన, రాజకీయ చైతన్యం కొరకు బీసీలకు 33% రిజర్వేషన్లు, సింగరేణిలో 35 వేల నుండి 40 వేల వరకు పరుగు పందెం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత టిడిపి దే అన్నారు. నూతన బొగ్గు బావులు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని ఇక నుండి ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామనిత్వరలోనే ప్రజల సౌకర్యార్థం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని నేరుగా ప్రజలు సంప్రదించ వచ్చన్నారు.మహిళలు యువకులు ప్రజలు కేవలం 100 రూపాయల సభ్యత్వం తీసుకుంటే రెండు సంవత్సరాల వరకు ఐదు లక్షల ప్రమాద బీమా,అనారోగ్యం తో చనిపోతే దహన సంస్కారాలకు పదివేల రూపాయలు అందజేస్తారు.ఎన్టీఆర్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి లో సబ్సిడీ కింద ట్రీట్మెంట్ అందిస్తు, కార్యకర్తల కుటుంబాలలో విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయంతో పాటు ఉపాధి పొందేందుకు పార్టీ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. 70 సంవత్సరాల వరకు సభ్యత్వం తీసుకొని పార్టీ అందిస్తున్న సంక్షేమ ఫలాలను పొందాలని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు కొరకు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మణి రామ్ సింగ్ శరవాణి నెంబర్9533397509, మండల ఇంచార్జ్ 7569931173 లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగోని గంగాధర్,గొల్ల మల్లయ్య, గద్దెల నారాయణ,పులి సాయిరాజ్, కడాసి రాణి, సాగర్, సోహెల్ మహేందర్,సత్తన్న, వినోద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి



ఖానాపూర్ నియోజకవర్గం, డిసెంబర్ 02, (జన సముద్రం న్యూస్):-

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో పలు ప్రప్రైవేట్ దావఖాణలలో ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం, బృందం సర్వే చేశారు. సర్వే నిర్వహించిన అనంతరం ప్రగతి శిలా మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కంట్ల లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఫిదా ప్రజల బగుడు బలహీనతను ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలానే ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ పై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ బి వై ఎల్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది. అందులో భాగంగా సోమవారం, పి ఓ డబ్ల్యు పి వై ఎల్ బృందం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో పలు ప్రైవేట్ హాస్పటల్లో సర్వే చేసి రోగులతో మాట్లాడారు.ఈ సర్వేలో ప్రగతిశీల మహిళా సంఘం, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఎన్ తారబాయి, మడవి రేణుక, మేస్రం సోను, ఎస్.కె ,షబానా, సావిత్ర బాయి రుక్మాబాయి. సంగీత, నాయకులు సాయికుమార్, కోడుప సురేష్, మనోజ్, భీమ్రావు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి..



జనసముద్రం న్యూస్ డిసెంబర్ - 2 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కలిసిన. పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గార్లు కలిశారు. ముఖ్యమంత్రి గారు అక్క బాగున్నావా అంటూ ఝాన్సీ రెడ్డి గారిని అప్యాయంగా పలకరించారు.ఎమ్మెల్యే యశస్వి నీ రెడ్డి గారిని పలకరిస్తూ యంగ్ లీడర్ అంటూ సంబోధిస్తూ పాలకుర్తి ఐలమ్మ అని ఆప్యాయంగా పలకరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గార్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం.. సంక్షేమం కోసం చేయూతను అందించాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పనులు రైతుల రుణ మాఫీ, కెనాల్ కాలువలు, పూర్తి రోడ్లు మరమత్తులు, నియోజకవర్గ మార్కెట్ ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి విజ్ఞప్తి మేరకు కావాల్సిన నిధులు త్వరలో మంజూరు చేస్తున్నాను హామీ ఇచ్చారు..



## పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ-: జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 2 పౌష్టికాహారంతో విద్యార్థులలో రక్తహీనతను నివారించవచ్చని జన్నారం ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సిబ్బంది అన్నారు. సోమవారం జన్నారం పట్టణ శివారులోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది సికిల్ సెల్ ఎనీమియా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం పెడితే రక్తహీనత బారిన పడకుండా ఉంటారని వైద్య సిబ్బంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనతో ప్రతి ఒకరికి సంక్షేమం"

### ప్రజా పాలన - సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిః ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డు ఇందిరా నగర్ లో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయోత్సవ కార్యక్రమంలో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% గత సంవత్సరం క్రితం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వమే మన దగ్గరికి వచ్చేలా ప్రజాపాలన తీసుకోరావడం జరిగిందని అన్నారు. ప్రజాపాలన ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందజేయడంలో నిర్లక్ష్యం, నిర్లిప్తత ఉండకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ముఖ్య ఉద్దేశ్యం సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న పథకాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి అందరికీ అందిస్తున్నారని అన్నారు. మన ఇంట్లో ఓ కుటుంబ సభ్యుడిగా నేనున్నానంటూ ఏ కష్టం వచ్చినా అందుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి గత సంవత్సరం నుండి ప్రభుత్వ వచ్చి వారం రోజులు గడవక ముందే ప్రజల్లోకి ప్రజాపాలనను తీసుకురావడం జరిగిందని ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు, దానితో ప్రజలకు ఎంతో మేలు జరగడమే కాకుండా ప్రభుత్వమే మీ వద్దకు వచ్చేలా తీసుకు వచ్చిందని తెలిపారు. ఆరు గ్యారెంటీల పథకాలపై ప్రజలకు సవినయంగా వివరించడమే కాకుండా, ఆ పథకాలు అందడంలో ఎలాంటి సందేహాలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పలాలు పొందాలని అన్నారు . ఈసందర్భంగా కాలనీ ప్రజలతో కలిసి కాలనీ లో ఉన్న పిచ్చి మొక్కలు పీకి పరిశుభ్రతను చాటారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్ గోపే బాబు మున్సిపల్ సిబ్బంది పొట్ట శ్రీనివాస్, వసంత, బర్రె శ్రీధర్, మంజు, రాధా, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# 16 లక్షల విలువైన గంజాయి పట్టివేత

- మత్తు పదార్థాలపై యువత దూరంగా ఉండాలి.
- మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి.



మహేశ్వరం, డిసెంబర్ 2, జనసముద్రం న్యూస్: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని, మత్తు పదార్థాలపై యువత దూరంగా ఉండాలని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి తెలిపారు. సోమవారం మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో 16 లక్షల రూపాయల విలువైన గంజాయి సామాగ్రిని మహేశ్వరం పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీశైలం హైవే మహేశ్వరం గేట్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా 62.428 కిలోల గంజాయిని మహేశ్వరం పోలీసుల పట్టు కొన్నారని ఆమె వెల్లడించారు. యువత గంజాయి మోజులో పడి తమ జీవితాలను చిద్రం చేసుకోవద్దని ఆమె సూచించారు. ఏ 1 మౌలానా, ఎ 2 ముస్తఫా వారి వద్ద నుండి టాటా ఏసీ వాహనం, రెండు మొబైల్ ఫోన్లు, పదివేల రూపాయల నగదును స్వాధీనపరచుకున్నట్లు ఆమె తెలిపారు. ఇద్దరినీ అరెస్టుచేసిరిమాండ్‌కుతరలించినట్లుఆమెవివరించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఆమె అన్నారు.
శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలని డ్రగ్స్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని ఆమె హెచ్చరించారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి నిందితులను పట్టుకున్న వారికి తగిన పారితోషికాన్ని అందిస్తామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ లక్ష్మి కాంత్ రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మధుసూదన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2 పౌష్టికాహారంతోవిద్యార్థులలోరక్తహీనతనునివారించవచ్చని జన్నారం ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సిబ్బంది అన్నారు. సోమవారం జన్నారం పట్టణ శివారులోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది సికిల్ సెల్ ఎనీమియా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం పెడితే రక్తహీనత బారిన పడకుండా ఉంటారని వైద్య సిబ్బంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలి


- నిరుపేదలకు అండగా నిలవాలి నంది అవార్డు గ్రహీత ప్రభు
- దుప్పట్లు చీరలు పంపిణీ చేసిన సునీల్ కు ఘనంగా సన్మానం



(జనసముద్రం న్యూస్ కరీంనగర్)
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ ప్రాంతంలో నివాసం అంటున్న నిరుపేద వృద్ధులు వితంతువులకు చలి వణికిస్తున్న సమయంలో కన్న వారే పట్టించుకోని ఈ రోజుల్లో
జమ్మికుంట సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్ సోమవారం 10 కుటుంబాలకు 10 వేలు విలువ చేసేదుప్పట్లుచీరలు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ సునీల్ మానవత్వంతో గత 25 సంవత్సరాల నుండి జమ్మికుంట ప్రాంతంలో ఉన్నటువంటి ఎందరో నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు విద్య వ్యాపారంగా కాకుండా జ్ఞాన సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డారని,
తమ విద్యాసంస్థలు చదివినటువంటి నిరుపేద విద్యార్థిని విద్యార్థులుఇంజనీర్లుడాక్టర్లులాయర్లురాజకీయ నాయకులు ఉపాధ్యాయులు మేధావులు అయ్యారని తెలిపారు.
నాటి నుండి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేసి వందలాది కుటుంబాలకు చేయూతను అందించడంలో ముందు వరుసలో ఉన్నాడని అభివర్ణించాడు.
ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకొని నిరుపేదలకు అండగా నిలవాలని కోరారు.
మారుతి నగర్ ప్రాంతంలో ఉన్నటువంటి కాగితాలు ఇనుపసామాన్లుఏరుకుని జీవించే నిరుపేద కుటుంబాలను గుర్తించివారికి పక్కా ఇండ్లు, కుల ధ్రువీకరణపత్రాలు అందజేయాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.
అనంతరం సునీల్ శాలువాతో సత్కరించి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

# లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి: మేకల రాజా

## జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేస్తున్న.. మేకల రాజా



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 02, లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ మేకల రాజా ఈ రోజు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మధిర-ఆత్కూరు 163 సర్వే సాయిలర్ లోగల గత కార్డెన్ (e) 2007-2009 SC, ST, BC, OCవ (68) Semeste సంభందించిన లబ్ధిదారులను 500 మంది అ దారులను ఎంపిక చేసి దానిలో 206 మందికి స్థల పంపిణి చేసి పట్టిలను అందించారు.గృహ నిర్మాణం చేపట్టేందుకు కనీసం రోడ్డు,కరెంటు,నీటి,వసతులు కూడా ప్రభాత్యం ఎలాంటి వసతులు కల్పించలేదు. కనీసం ఇప్పటిఆగిన అధికారులు స్పంధించి తదుగలి సౌకర్యాలు కల్పించాలి.ఇందిరమ్మ పథకం క్రింది అర్హులైన లబ్బిదారులందరినీ ఎంపిక చేసి గ్రహ నిర్మాణలు చేసుకునేందుకు వీలు కల్పించాలని వినతి పత్రం అందచేసినారు..

# రుణ విముక్తి పొందండి



జనసముద్రం న్యూస్ భీమారం,డిసెంబర్ 02:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమారం శాఖలో రుణాలు తీసుకొని చెల్లించని అన్ని రకాల ఖాతాదారులు ఈనెల (14) జరిగే నేషనల్ లోక్ అదాలత్ లో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా మొండి బకాయిదారులు రుణ విముక్తి పొందాలని అలాగే సంవత్సరంలోపు క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకునే రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీ రాయితీ కి అర్హత పొందుతారని కాబట్టి రైతులు సకాలంలో వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకుని ప్రభుత్వ రాయితీ రుణాలు పొందాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమారం బ్రాంచ్ మేనేజర్ జి సుబ్బారెడ్డి తెలిపారు

# సమగ్ర కుల సర్వే విజయవంతం



జనసముద్రం న్యూస్ డిసెంబర్ 02,జైపూర్:
తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే 2024(సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే జైపూర్ మండలంలోని 20 గ్రామపంచాయతీలో 11700 కుటుంబాల సమాచారాన్ని సేకరించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సమగ్రసర్వే వివరాలను ఆన్ లైన్ డాటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసినట్టు జైపూర్ మండల అభివృద్ధి అధికారి ఎం సత్యనారాయణ గౌడ్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు తెలిపారు

# చేనేత కార్మికుల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతా

- పద్మశాలి సంఘం కార్మికుల ఆత్మీయ సమావేశం...
- పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులకు ఘనంగా సన్మానం..



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
ప్రపంచానికి వస్త్రాలందించే పద్మశాలి ముద్దుబిడ్డలు ఆకలికి అలమటిస్తూ ఆత్మహత్యల జరుగుతున్నాయి అన్ని విధాలుగా సహకారాలు అందిస్తానని ఇకనుండి మన కులుస్తునికిఏ కష్టం కలగకూడదని చేనేత కార్మికులకు న్యాయం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం.రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా భువనగిరి పట్టణ పద్మశాలి చేనేత కారుకులను కలిసి వారి యోగ క్షేమాలువాళ్ళు కనుక్కొని మనకున్న కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని పిలుపునివ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో భువనగిరి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మరియు రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుబింగి బిక్షపతి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పద్మశాలి కులానికి అండగా ఉంటానని నావల్ల అయ్యే సహాయాన్ని అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాలనీ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు బడుగు నరసింహ సేవా సంఘం అధ్యక్షులు అమృతం ఆంజనేయులు పెద్దలు కస్తూరి బిక్షపతి మరియు పద్మశాలి చేనేత కార్మికులు నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా స్థానిక శాసనసభ్యునితో కలిసి హాస్టల్ ను సందర్శించిన ప్రమోద్ కుమార్



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేస్తున్న విద్యా సంక్షేమ హాస్టల్ సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలలో విద్యార్థులు తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ పార్టీ నాయకుడు బహుజన వాదాన్ని అంగట్లో సర్కులాగా అమ్మిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చేస్తున్న ఫుడ్ పాయిజన్, మరియు అబద్ధపు హాస్టల్ సమస్యల సృష్టి కుట్రలను తిప్పి కొట్టడం కోసం పిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి పిలుపుమేరకు ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారితో కలిసి విద్యార్థులతో భోజనం చేసి హాస్టల్ సమస్యలను తెలుసుకొని విద్యార్థులకు హాస్టల్ సిబ్బందికి అవగాహన కల్పించిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్.

# సింగరేణి పవర్ ప్లాంట్ క్యాంటీన్ ప్రారంభించాలి



జనసముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో గల క్యాంటీన్ గత కొద్ది నెలల క్రితం ఆహారంలో నాణ్యత లోపం పురుగులు రావడంతో కార్మికులు ఆందోళన చేయడం దానిని అధికారులు సీజ్ చేయడం జరిగింది కానీ నేటి వరకు అధికారుల నిర్లక్ష్యం వల్ల క్యాంటీన్ ప్రారంభించకపోవడంతో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని అడ్మిన్ బిల్డింగ్ లో డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారం ఠాకూర్ మోహన్ సింగ్ ను కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యను వారి దృష్టికి తీసుకుపోయి వెంటనే క్యాంటీన్ ప్రారంభించి అందులో పని చేస్తున్న వారంతా తెలంగాణ ప్రాంతానికి చెందిన వారని కాబట్టి స్థానికులకు క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పాలని గతంలో మాదిరిగా ఉన్నతాధికారులు వారి సంబంధికుల ఆధ్వర్యంలో నిర్వహించకుండా నాణ్యత పరిశుభ్రత పాటించే వారికి క్యాంటీన్ బాధ్యతలు అప్పజెప్పాలని హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# కుట్టు మిషన్ మహిళలకు ఉపాధి కల్పించాలని జన్నారం ఎంపీడీవో కు వినతి



ఖానాపూర్ నియోజకవర్గం డిసెంబర్ 2 జనసముద్రం న్యూస్
ఖానాపూర్ నియోజకవర్గం లో ని జన్నారం మండలం లోని కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తమకు ఉపాధి కల్పించాలని జన్నారం ఎంపీడీవో శశికళకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ప్రభుత్వ పాఠశాలలోని హాస్టల్లోని విద్యార్థిని విద్యార్థులకు సరిపడా బట్టలు కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు ప్రభుత్వం ద్వారా కుట్టడానికి అందజేస్తే వారికి చేతినిండా పని ఉంటుందని వారు కోరారు అలా కాకుండా కార్పొరేషన్ సంస్థలకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం తమకు ఇచ్చిన కుట్టు మిషన్ శిక్షణ వృధాగా పోయి మళ్లీ గృహ నివాసం మహిళలు గానే మిగిలిపోతామని వారు వాపోయారు దీనిపై స్పందించి తమకు ఉపాధి కల్పించేలా చూడాలని కోరారు.

# టిడిపి సభ్యత్వ నమోదు లో డాక్టర్ వాసిరెడ్డి రామనాధం



జనసముద్రం న్యూస్ ప్రతినిధి
మధిర డిసెంబర్ 02,
తెలుగుదేశం పార్టీ హరిజన గిరిజన బడుగు బలహీన మైనారిటీ వర్గాల వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే నిత్యం పనిచేస్తుందని , ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రాలలోని బిసి వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి వారి సామాజిక గౌరవాన్ని పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, టిడిపి ఖమ్మం పార్లమెంట్ అడహాక్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధం పేర్కొన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేట లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రామనాధం మాట్లాడుతూ, చంద్రబాబు గారి అధినాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ తమ బిడ్డల బంగారు భవిష్యత్ కు బాసటగా నిలబడుతుందని భావిస్తున్న కారణంగానే రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు ప్రక్రియలో ప్రజలనుండి ప్రత్యేకంగా మహిళలనుండి ఊహించని స్పందన చూస్తున్నామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గణనీయ ఫలితాలు సాధించనుందని తెలిపారు. టిడిపి నాయకులు చేకూరి శేఖర్ బాబు, మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావు, వేమూరి సునీల్, గడ్డం రమేష్ తదితరులు ఆన్ లైన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు శివాజి, భద్రం,కోటేశ్వరరావు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 4 నుంచి ఆదిలాబాద్ పట్టణంలో " శక్తి అభియాన్" జాతీయ సదస్సు:ఆత్రం సుగుణక్క



ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 2,జనసముద్రం న్యూస్
ఆదిలాబాద్ :ఆదిలాబాద్ పట్టణంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్ లో ఈనెల 4,5,6 తేదీల్లో శక్తి అభియాన్,ఇందిరా ఫెలోషిప్ జాతీయ సదస్సు నిర్వహించడం జరుగుతుందని..
ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్,కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క తెలిపారు.
రాహుల్ గాంధీ ఆదేశాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి జాతీయ సదస్సులు మొదలుపెట్టి దేశం మొత్తం జరిగే విధంగా సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు..ఈ కార్యక్రమానికి శక్తి అభియాన్ జాతీయ చైర్మన్ మణిశర్మ,జాతీయ కోఆర్డినేటర్ సౌజన్య,తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శివలాల్, తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రతినిధులు సీతక్క, (పంచాయతీరాజ్ మినిస్టర్ మరియు శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు),గుమ్మడి వెన్నెల (తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్పర్సన్), పలువురు ముఖ్య వక్తలు పాల్గొంటారని తెలిపారు.

# మల్కాజ్గిరి లో ఒక నయాపై అభివృద్ధి చేయలేదని కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు



జనసముద్రం న్యూస్ డిసెంబర్ 02,
మల్కాజిగిరి ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్పొరేటర్ సీనియర్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్లు సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలుపొంది సంవత్సర కాలమైన మర్రి రాజశేఖర్ రెడ్డి ఒక నయాపై అభివృద్ధి చేయలేదని కేవలం వినతి పత్రాలకే పరిమితమయ్యారని తను చేసిన పని ఏమిటో శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోనే కొబ్బరికాయలు కొడుతూ తానే చేస్తున్నానని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు మైనంపల్లి హనుమంతరావు మౌలాలి కమాన్ ఆర్ యు బి పనులు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధుల తోటే కాకుండా ఇప్పుడు సంవత్సరంలో సుమారు 21 కోట్లు అభివృద్ధి పనులకు తాను సాంక్షన్ చేయించడం జరిగింది వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్ సీనియర్ నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్,బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

## ౹చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.02) జనసముద్రం న్యూస్ ఆలేరు పట్టణంలో అధ్యయన యాత్రలో భాగంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి పర్యటించారు.అనంతరం చేనేత కార్మికులతోసమావేశమైసమస్యలనుతెలుసుకున్నారు.
ఈ సందర్భంగా వనం శాంతి కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వచ్చేనెల 10న నిర్వహించనున్న చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు సంబంధించిన పలు సంక్షేమ పథకాలను ఎత్తివేసిందని ఆరోపించారు.
గతంలో రెండు వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించేవారని ఇప్పుడు
రూ 200 కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారని తెలిపారు.చేనేత కార్మికుల అభివృద్ధి కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.





చేనేత వస్త్ర పరిశ్రమను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని దీంతో చేనేత కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.చేనేత పడుగు పేకల ఆత్మీయ సదస్సుకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి,రాష్ట్ర కమిటీ సభ్యులు బోడ ఆంజనేయులు పద్మశాలి పట్టణ అధ్యక్షులు పాస్ కంటి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ చింతకింది మురళి,చేనేత కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గట్టు రాజు,మెరుగు శ్రీధర్,పద్మశాలి జిల్లా అధికార ప్రతినిధి గుజ్జ అశోక్,మెరుగు కృష్ణమూర్తి,చింతకింది పెంటయ్య,ఎలగందులయాదగిరి,బేతిశ్రీనివాస్,ఆడెపు పురుషోత్తం,నారాయణ,సిద్ధులుశ్రీనివాస్,చేన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే పాయం





జనసముద్రం న్యూస్, పినపాక, డిసెంబర్ 2:
– వరివేస్తే ఉరి అన్న ఆ సన్యాసులను ప్రశ్నించండి.
కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని,రైతు భరోసా తప్పకుండా అందజేస్తామని ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని జీ వీ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సంబరాలకు అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున డప్పు చప్పులతో బాణసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం సీ ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతని, దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో ప్రజా రంజక పాలన సాగిస్తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రజలు గమనించాల్సిన విషయం ఏమిటంటే గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, పేదల కోసం, ప్రజల కోసం పనిచేసే ప్రజా వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిన పాపం, గత పాలకులదన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న మొక్కవోని దీక్షతో ధైర్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయటం దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యయమన్నారు.గత ప్రభుత్వం చేసిన కుంభకోణాలు, దందాలకు పేదలపై భారం పడిందన్నారు. గత పదేండ్ల లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలలో ఉచిత ఎరువులు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ ఎందుకు అమలు చేయలేక పోయిందో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలో ఉన్న భూములన్నీ బీఆర్ఎస్ నాయకులకు అన్యాక్రాంతమయ్యాయన్నారు.
ఈ రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యలు ఎన్ని ఉన్నా సంక్షేమ పథకాల అమలకు వెనుకాడబోమని, బీఆర్ఎస్ నాయకులకు గ్రామాల్లో కొచ్చి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. వరి వేస్తే ఉరి అన్న సన్నాసులు బిఆర్ఎస్ నాయకులని సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో, క్వింటా కు 500 రూపాయల బోనస్ ఇస్తున్న ప్రజా ప్రభుత్వం ఎక్కడా ?అనినిలదీయాలనిసూచించారు.మరోఏడాదిలోఅద్భుతమైనఅభివృద్ధితో దేశంగుర్తించేలా రాష్ట్ర పాలన ఉండబోతుందన్నారు
.ఈ కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, పినపాక మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్సా ఆనంద్, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, ఉడుముల లక్ష్మారెడ్డి,గంగిరెడ్డిశ్రీనివాసరెడ్డి,పరిమివెంకటేశ్వరరావు, తోలెం కళ్యాణి, బండారు సాంబశివరావు, ఆరె నవీన్, కస్తూరి లింగయ్య, స్వతంత్ర రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రస్తుత జరగబోయే శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో ఏ,బి,సి,డి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి టౌన్:
మాదిగ,మాదిగ ఉపకులాలకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ అలుపెరుగని పోరాటం చేస్తూ నిర్బంధాలు కుట్రలు అణచివేతకు అవమానాలకు ప్రాణ త్యాగాలకు కూడా వెనకాడ కుండా వర్గీకరణ సాధన కోసం మాదిగ మాదిగ ఉపకులాలు ముందుకు సాగాయి.
అందులో భాగంగానే ఈ సంవత్సరం ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మేము స్వాగతిస్తూనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అన్నారు.కానీ కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బైక్ ర్యాలీ చేపట్టి వర్గీకరణ సాధించే దిశగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఎమ్మార్పీఎస్ యాదాద్రి జిల్లా ఇన్చార్జ్ కూరెళ్ళ రమేష్ మాదిగ జిల్లా అధ్యక్షులు భూషి మహేష్





మాదిగ ఆధ్వర్యంలో ప్రారంభించిన బైక్ ర్యాలీకి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ కు రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో చట్టబద్ధత కల్పించాలని అలాగే దళిత బంధు అంబేద్కర్ అభయహస్తం పేరు మీద 12లక్షలరూపాయలుఇచ్చిమాదిగలనుఆదుకోవాలని, డప్పు,చెప్పు వృత్తిదారులకు 4000 పించను ప్రకటించాలని,అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ,రాష్ట్ర యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ కాసగళ్ల రమేష్ మాదిగ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి మాదిగ,బాలెంల పరశురాములు మాదిగ,అధికార ప్రతినిధి గుర్రం మహేందర్ మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంపల్లి వెంకట్మాదిగ,జిల్లాఉపాధ్యక్షులువెల్మజాలయాదయ్య మాదిగ,పాలడుగు భాస్కర్ మాదిగ,రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి యాదగిరి,భువనగిరి మండల అధ్యక్షులు ఇటికాల శ్రీను మాదిగ,ముడుగుల రామచందర్, చింతలశంకర్,పల్లెపాటినరసింహ,చింతల బిక్షపతి, కందుల స్వామి,ఇటికాల ప్రవీణ్ కుమార్,బైరపాక సురేష్,మోత్కుపల్లి రవి,వడ్లకొండ శ్రీకాంత్,ఇటిక్యాల అంజయ్య,ముద్దేపాకరత్నాకర్తదితరులుపాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాస్తే సహించేది లేదు : ఆదివాసి సంఘాలు

జనసముద్రం న్యూస్, పినపాక ,డిసెంబర్ 2.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం రెవెన్యూ అధికారులపై తప్పుడు ప్రచారాలు చేసిన మీడియా ప్రతినిధి ప్రవర్తన మార్చుకోవాలని ,న్యాయపరంగా పనిచేసే అధికారులపై తప్పుడు ప్రచారం చేసిన మీడియా ప్రతినిధి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారులపై బురదజల్లే ప్రయత్నం మానుకోని, వార్త రాసే ముందు అధికారుల వివరణ, నిజా నిజాలు తెలుసుకొని పూర్తి ఆధారాలతో రాసే ప్రయత్నం చేయాలి.
మన మండలానికి అధికారులు రావాలంటే సంకోచిస్తున్నారు. వచ్చిన అధికారులతో మండల అభివృద్ధికి అధికారులు మరియు మీడియా అందరూ కూడా ఏజెన్సీ చట్టాలను గౌరవిస్తూ చట్టపరమైన



అభివృద్ధి పాటుపడాలని, లేనియెడల తప్పుడు ప్రచారాలు చేసే వారిపై అట్రాసిటీ కేసులు తప్పవని ఆదివాసీ సంఘాల నాయకులు హెచ్చరించారు.
న్యాయపరంగా పనిచేసే అధికారులకు ఆదివాసి సంఘాల సంపూర్ణ మద్దతు ఎల్లవేళలా ఉంటుంది.
ఈ కార్యక్రమంలో జాతీయా ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను, ఆదివాసి సేన మండల అధ్యక్షులు సోలం వినయ్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు కొమరం వెంకటేశ్వర్లు ,మండల ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, సంఘ సభ్యులు తోలం కృష్ణ, ఎల్లబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ తోనే మహిళా సాధికారత

- మా ఊరి మహాలక్ష్మి ట్రస్టు సేవలు అభినందనీయం
- గల్ఫ్ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటాం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
గంగాధర మండలం కొండయ్య పల్లి గ్రామంలో మా ఊరి మహాలక్ష్మి ట్రస్టు రేండ్ల శ్రీనివాస్ పద్మ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్ల పంపిణీ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన తుమ్మల హరెందర్ అనారోగ్యంతో చనిపోగా తనవంతు సహాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేశారు. ఈ సందర్భంగా మా ఊరి మహాలక్ష్మి ట్రస్ట్ ఫౌండర్ రేండ్ల శ్రీనివాస్ పద్మను ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం అభినందించారు. పదిమంది ఆడపిల్లలకు 5000 చొప్పున డిపాజిట్ చేసిన బాండులను అందజేశారు. మాఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ తరపున కొండయ్యపల్లె గ్రామంలోపుట్టిన ఆడపిల్లలకు గత ఏడు సంవత్సరాలుగా ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున జమ(డిపాజిట్) లను చేస్తున్నారు. మావూరి మహాలక్ష్మి ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా పదిమంది ఆడపిల్లలకు ఫిక్స్ డిపాజిట్లను అందజేశారు.
మహిళ సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు వంటగ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,వేముల భాస్కర్ జాగిరపు శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య దుబ్బాసి బుచ్చయ్య, బూర్గు గంగన్న, రెండ్ల రాజిరెడ్డి, అట్ల రాజిరెడ్డి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పబ్బుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై కఠిన చర్యలు : కుషాయిగూడ ఏసీపీ మహేష్





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 02:
నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న కైరో, అర్బన్ హౌస్ పార్టీ,10డీ, హీరో జో రాత్రి సమయి హమ్ లో పబ్బులను ఏసిపి మహేష్, నేరేడ్ మెట్ ఇన్ స్పెక్టర్ సందీప్ కుమార్ బృందంతో కలిసి ఆదివారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.
మాదకద్రవ్యాల వినియోగంపై నిర్వాహకులను ఆరా తీశారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని పసిగట్టే నార్కోటిక్ డాగ్ తో ముమ్మర తనిఖీ చేపట్టారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు వివరించి చట్టరీత్యా శిక్షించే చర్యలపై పబ్బుల యజమానులకు అవగాహన కల్పించారు.డ్రగ్స్సంస్కృతినిఎట్టిపరిస్థితిలోనూ సహించేది లేదని హెచ్చరించారు.
పబ్బులకు వచ్చే కొత్త వారిపై నిఘా ఉంచాలని, రాత్రుల్లో నిర్ణీత సమయానికి పబ్బులను మూసివేయాలని కోరారు.

# సమస్యలు ఉంటే మాకు తెలియజేయండి ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది:శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



దామరచర్ల మండలం.డిసెంబర్ 2
(జనసముద్రం న్యూస్):
మండల పరిధిలోని వాచ్యతండాలో గల తెలంగాణ ఆదర్శబాలికల పాఠశాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో కలిసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు,అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులు అందరికీ నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలనే లక్ష్యంగా మెస్ చార్జీలు పెంచారని కావున విద్యార్థులు అందరూ మంచిగా తిని మంచిగా చదువుకొని సమాజానికి మీ తల్లితండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా ఉండాలని అన్నారు,అలాగే ఆహారం విషయంలో గానీ బుక్స్ విషయంలో గానీ మీకు ఎలాంటి అవసరాలు ఉన్నా ఎలాంటి సమస్యలు ఉన్నా మాకు నేరుగా తెలియజేస్తే మేము అండగా ఉంటానని హామీ ఇచ్చారు,అనంతరం పాఠశాల నిర్వాహకులతో మాట్లాడుతూ అధికారులతో నిర్వహించిన తనిఖీల్లో నియోజకవర్గంలో ఉన్న అన్ని హాస్టల్స్ లో ఈ హాస్టల్ పైనే ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయని కావున మరలా ఆహారం విషయంలో ఎలాంటి నాణ్యత రహితంగా ఉన్నట్టువిద్యార్థులనుంచి గానీ మేము సందర్శించినప్పుడు గానీ మాకు తెలిసినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ వున్నారు.

# అరెస్టులు సరికావు

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2
అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బిఆర్ఎస్వి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ అన్నారు. బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ ఆదేశాల మేరకు చేపట్టిన గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులను వెళ్లకుండా ధరణి రాజేష్, సాయి క్రాంతిలను ఉట్నూర్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.
విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్తున్న తమను పోలీసులు అరెస్టు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో నెలకొన్న



సమస్యలను పరిష్కరించాలని ధరణి రాజేష్ డిమాండ్ చేశారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



దామరచర్ల మండలం.డిసెంబర్ 2
.(జనసముద్రం న్యూస్):
మండల పరిధిలోని కొండ్రపోల్–కేశవపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ను సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మరియు గ్రామస్తులు,రైతులతో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించారు,అనంతరం కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ ప్రాజెక్టు మొదలు పెట్టి మూడు సంవత్సరాలు అవుతున్నా కూడా నష్టపోయిన రైతులకు ఎందుకు నష్ట పరిహారం చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు,అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మరో సంవత్సరం లోపు పూర్తి చేయాలనీ ఆదేశించారు,బిల్లుల విషయంలో ఏదైనా ఆలస్యం అయితే సంబంధిత ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి ఇబ్బంది లేకుండా చేస్తామని కానీ ఎట్టి పరిస్థితిలోనూ పనులు ఆపకూడదని అన్నారు,అలాగే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు ఎంత వరకు పూర్తి అయ్యాయి ఇంకా ఎంత వరకు పనులు జరగాలి అనేది పూర్తి సమాచారం మాకు అందించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు,రైతులు,ఇరు గ్రామాల ప్రజలు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం 03,డిసెంబర్,2024

# రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డు కు ఎంపికైన సాయి తేజ

ఖానాపూర్ నియోజకవర్గం, డిసెంబర్ 02,
(జనసముద్రం న్యూస్) జన్నారం:-

జన్నారం మండలం, పోనకల్ గ్రామానికి చెందిన బోయిని సాయి తేజ జిల్ల పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల జన్నారంలో చదువుకుంటున్న విద్యార్థి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికయ్యారు. జన్నారం మండల కేంద్రంలోని బాలుర పాఠశాలకు చెందిన బోయిని సాయితేజ అనే విద్యార్థి ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైందని జన్నారం మండల ఎంఈఓ విజయ్ కుమార్ అన్నారు. ఒక ప్రాజెక్టులో వరదనీరు అధికంగా చేరి గేట్లు తెరుచుకోని సందర్భంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో డ్యాం కి ప్రమాదకరంగా నీటిని తొడివేయడం ఎలా అనేదానిపై ప్రదర్శించ బడి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యింది. జిల్లా బాయ్స్ హై స్కూల్ లో చదువుకుని విద్యార్థి ఇంజనీరింగ్ ప్లాన్ తో స్ఫూర్తిని స్థాయికి తీసుకొని



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కూడా మరిన్ని అవార్డులు తీసుకోవాలని మండల ఎంఈఓ తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జన్నారం మండల ఎంఈఓ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, తోటి స్నేహితులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, సాయి తేజను అభినందించారు.

# తాగునీటి సమస్య పరిష్కరించండి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 02: ప్రతినిధి
మల్కాజిగిరి వాటర్ వర్క్స్ జి యం మరియు సికింద్రాబాద్ జి. యం. లతో సమన్వయ సమావేశం
ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.
గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్టాప్ కాలనీ, రామాంజనేయ నగర్,అయ్యన్ నగర్,జే.ఎల్.ఎస్ నగర్, న్యూ వేంకటేశ్వర నగర్ నీటి సరఫరా సమస్యలకు పరిష్కారం చూపాలని కోరిన ఎమ్మెల్యే .

**విషయం:** గతంలో మంచినీరు సరఫరా రోజు విడిచి రోజు రెండు గంటల పాటు ఉండేదని, ఇప్పుడు 7 రోజులకోసారి అది కూడా కేవలం అరగంట మాత్రమే సరఫరా ఉందని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వాటర్ వర్క్స్ సమన్వయ సమావేశం లో రెండు శాఖల వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే గారు,మారెడ్





పల్లి రిజర్వాయర్ ద్వారా,మహింద్రహిల్స్ ట్యాంక్ నుండి మంచినీరు సరఫరా ఏడు రోజులకోసారి, అరగంట సేపు వదిలితే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పరిస్థితి చలి కాలంలోనే ఈ విధంగా ఉంటే రానున్న వేసవి కాలంలో తీవ్రంగా మారుతుందని, గతంలో ఈ సమస్య పై వాటర్ వర్క్స్ యం.డి.అశోక్ రెడ్డి ని కూడా కలవడం జరిగిందని, నిధుల కొరత తో రిజర్వాయర్ నుండి ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేయలేక పోతున్నానమని యం.డి. చెప్పారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే వరకు రోజు విడిచి రోజు నీటి సరఫరాచేయాలని సమావేశంలో ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునితా రాము యాదవ్ ,మరియు బి.ఆర్.ఎస్. నాయకులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6 హామీలు ఇచ్చి అబద్ధాలు 66 మోసాలు చేసింది..
# బిజెపి హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 420 దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేయడం జరిగిందని గంగిశెట్టి రాజు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం కోసం సోమవారం రోజు హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా కమలాపూర్ నుండి హుజురాబాద్ టౌన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించటం జరిగింది. బైక్ ర్యాలీ బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం కోసం బిజెపి కార్యకర్తలు పనిచేయాలని గంగిశెట్టి రాజు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి కరుణాకర్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, మండల అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, కమలాపూర్ అధ్యక్షులు అశోక్రెడ్డి, వీణవంక అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ అశోక్, సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్, హుజూరాబాద్ పట్టణ కమిటీ, బూత్ అధ్యక్షులు జిల్లా పదాధికారులు, పార్టీ ముఖ్య భాధ్యతలున్న నాయకులు పాల్గొనటం జరిగింది..

# ఆరోగ్య ఉత్సవాలలో పాల్గొన్న మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2

మహాబూబాబాద్ జిల్లా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా నేడు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆరోగ్యఉత్సవాల"ను ఎన్టీఆర్ మార్గంలోని హెచ్ఎండిఎ గ్రౌండ్లో ప్రారంభించడం జరిగింది.దీనిలో భాగంగా 213 నూతన108,104 అంబులెన్స్ లకు జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం 16 నర్సింగ్ కళాశాలలను, 28 ప్రభుత్వ అనుబంధ హెల్త్ కేర్ కాలేజీ లను, 32 ట్రాన్స్ జెండర్స్ క్లినిక్ లను వర్చువల్ గా సిఎం రేవంత్ రెడ్డి , వైద్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రారంభించారు.అనంతరం ,రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో నూతనంగా ఎంపికైన 442




మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ ల తో పాటు 24 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లకు నియామక పత్రాలను సిఎం రేవంత్ రెడ్డి,మంత్రులు డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క , దామోదర రాజ నరసింహ,పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ సలహాదారులు అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిల్లాను హెచ్.ఐ.వి.రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకం అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ డిసెంబర్ 2

మహబూబాబాద్ జిల్లాను హెచ్.ఐ.వి.రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మహబూబాద్ లెనిన్ వత్సల్ టోప్పో పేర్కొన్నారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ఐ యం ఏ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన అనంతరం ఐ.యం. ఏ హాల్ జరిగిన కార్ర్యమంలో ఆయన మాట్లాడుతూ హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు.అంతే కాకుండా విద్యార్థులు, అన్నీ శాఖల సమన్వయంతో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఈ వ్యాది నివారణ లో తమ వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు.

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి మురళీధర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకూ వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నిర్వహిస్తున్న కార్యక్రమాల పైన వివరించడం జరిగింది హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలియజేశారు.ఐ ఎం ఎ అద్యక్షులు డాక్టర్ నెహ్రూ మాట్లాడుతూ, ముఖ్యంగా యువత హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ సురేశ్ గారు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకన్న, ఆర్ యం ఓ డాక్టర్ జగదీశ్వర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ శ్రవణ్ కుమార్, ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీమతి లీల, ఏ ఆర్ టి సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సురేందర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఎయిడ్స్ ప్రాజెక్టు సి యెస్ ఓ సారయ్య, ఎస్ ఎస్ కె రమేష్ సర్వోదయ యూత్ యన్ జి ఓ శాంతారాజ్, విహన్ స్వచ్చంద సంస్త ప్రతినిదులు, ఆరోగ్య విద్యా బోదకులు కె వి రాజు, గీత, డి పి యం ఓ లు లవరం, యెల్లయ్య, వాల్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, టి యన్ జి ఓ జిల్లా అధ్యక్షులు వి శ్రీనివాస్, టిబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, వైద్యాధికారులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, అద్యాపకులు, ఐసిటిసి కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ట్రైనింగ్ పూర్తి చేసుకొని సొంత జిల్లాలో విధులు నిర్వహించటానికి వచ్చిన పోలీస్ కానిస్టేబుల్స్ కు దిశానిర్దేశం చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్





మహబూబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోని ప్రజలకు సేవలు అందించాలి.
ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్
ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు. మహబూబాబాద్ జిల్లా నుండి 96 సివిల్, 46 ఏఆర్ కలిపి మొత్తం 142 మంది సెలెక్ట్ అయి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని మహబూబాబాద్ జిల్లాలో విధులు నిర్వహించడానికి రావడం జరిగింది అన్నారు..

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు ఉద్యోగ బాధ్యతల్లో చేరిన మరుక్షణం నుండే ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటాడని శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం పాటుపడతాడని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఏ హోదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత మరియు బాధ్యత కలిగి ఉంటారని అన్నారు. నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారుల నుండిసంపూర్ణసహాయ సహకారాలు అందుతాయని, వారి సూచనలకు ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు.

నూతన కానిస్టేబుళ్లు అందరికీ వారి వారి శక్తి సామర్థ్యాలకు, విభిన్న నైపుణ్యాలకు తగినట్టుగా అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ క్రైమ్ వంటి సాంకేతికపరమైన నేరాల నేపథ్యంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిని అటువంటి చదువులు చదివిన వారికి సైబర్ క్రైమ్, ఐటి సెల్ వంటి విభాగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నేర నియంత్రణలో శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యున్నత స్థాయిలో మహబూబాబాద్ జిల్లలో పోలీసులు వినియోగిస్తున్నారని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.

బాధతోపోలీసు స్టేషన్కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని , విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచినడవడికనుఅలవాటు చేసుకోవాలని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ ఉద్యోగంతోనే ఆగిపోకుండా ఆసక్తి ఉన్నవారు మరింత మంచి ఉద్యోగాల కోసం ఉన్నత హోదా కోసం శ్రద్ధగా తమవిశ్రాంతిసమయాన్ని వాడుకొని చదువుకోవాలని మరింతమంచిఉద్యోగాలుపొందాలనిఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఎస్.బి ఇన్స్పెక్టర్చంద్రమౌళి,డిసిఆర్బిఇన్స్పెక్టర్సత్యనారాయణ,ఆర్.ఐలుఅనిల్,సోములు,నాగేశ్వర్రావు, ఆర్ ఎస్సై శేఖర్,మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సి కార్పొరేషన్ విడుదల చేసిన జీవో సాక్ష్యంగా దళిత బంధు ఆపిన దద్దమ్మ రేవంత్ రెడ్డి

- **దళిత బంధు అమలు చేయకుంటే దళిత ద్రోహిగా ముఖ్యమంత్రి మిగిలిపోతారు**
- **ఏం తప్పు చేశారని దళితులపై కేసులు పెడుతున్నారు**
- **హుజూరాబాద్ ఏసిపి చిట్టా నా చేతిలో ఉంది జాగ్రత్త**
- **హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి

కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బందును దళితులకు చేరకుండా ఆపిన దద్దమ్మ రేవంత్ రెడ్డి కాదా అని హుజురాబాద్ ఎమ్మెల్యే అన్నారు. సోమవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పాయిలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజురాబాద్ లోని సుమారు 18500 కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధుతో హుజురాబాద్లోని ఎన్నో దళిత కుటుంబాలు ఆర్థికంగా ఎదిగాయని అన్నారు. దళిత బంధు పథకం కింద ఒక్కొక్కరు ఒక్కో బిజినెస్ మొదలుపెట్టి 50 వేల నుంచి 2 లక్షల వరకు నెలకు సంపాదిస్తున్నారని అన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేసి దళితులను మోసం చేస్తుందని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి బట్టి విక్రమార్క దళిత బంధు రెండో విడత ఎందుకు ఆపుతున్నారు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళిత బంధు మొదలుపెట్టిన తర్వాత సంవత్సర కాలంలో 2,00,000 లక్షల మందికి 17వేలకోట్లుదళితబంధుపథకానికి కేటాయించారని, 10 సంవత్సరాల వ్యవధిలో తెలంగాణలోని ప్రతి 17 లక్షల దళిత కుటుంబాలకి 10 లక్షలు రూపాయల ఆర్థిక సాయం చేయాలని మహొన్నత నిర్ణయం తీసుకున్నారని అన్నారు.




కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో కెసిఆర్ కంటే రెండు లక్షలు ఎక్కువగా ఇస్తామని చెప్పి దళితులను దగా చేసిందన్నారు. రేవంత్ రెడ్డి వెంటనే దళితులకు ఇచ్చిన మాట ప్రకారం 12 లక్షలు రాష్ట్రంలో అన్ని కుటుంబాలకు అందించాలని, ఆయన డిమాండ్ చేశారు. దళితులంతా దళిత బంధు రెండో విడత విడుదల చేయాలని కలెక్టర్ ను కూడా వేడుకున్నారని అన్నారు. దళిత బంధు రెండో విడత వెంటనే విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్కు మోకాళ్ళ మీద నిలబడి వినతి పత్రాన్ని కూడా అందించారని, ఇప్పటికీ ఎనిమిది సార్లు దళిత బంద్ కోసం మంత్రిని దళితులు కలిశారని గుర్తు చేశారు. ఇప్పటికీ దళితులు కొంతమంది మంత్రులను కలిసి వినతి పత్రం ఇచ్చినప్పటికీ వాళ్ళ తీరు కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బందును ఎందుకు ఇవ్వాలి అనే విధంగా ఉందన్నారు.

నియోజకవర్గంలోని కొంతమంది దద్దమ్మలు రెండో విడత ఆపింది నేనేనని దళితులను తన మీదికి పంపారని, అయినప్పటికీ దళితులంతా తనకే అండగా ఉండాలని ఉన్నారని అన్నారు.

దళితులంతా నవంబర్ 9న తనని కలిసి తమ కోసం పోరాడాలని చెప్పిన వెంటనే ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా వారి వెంట నడిచాను అని అన్నారు. దళిత బంధు కోసం పోరాడిన మహిళలను కూడా చూడకుండా కేసులు పెట్టడం హేయనియమన్నారు. దళిత మహిళపై కేసులు పెట్టడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దళితులు చేసిన తప్పేమిటని వారిపై కేసులు ఎలా పెడతారని ఆయన ప్రభుత్వంపై విడిచిపడ్డారు. తనమీద ఎన్నైనా కేసులు పెట్టుకోండి అంతేతప్ప దళిత పేదల మీద కేసులు పెడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. దళిత బంధు కోసం దళితులు ఆందోళన చేస్తుంటే హుజురాబాద్ పోలీసులు వారిపట్ల వ్యవహరించిన తీరు అసహ్యంగా ఉందన్నారు. దళితులను పిలిచి ఏసిపి వేధింపులకు పాల్పడితే, మేమెంటో మీకు చూపిస్తామని హెచ్చరించారు. హుజురాబాద్ ఏసిపి హుస్నాబాద్ లో జమ్మికుంటలో సీఐగా విధులు నిర్వహించినప్పుడు ఏమేమి చేశారో, దాంతోపాటు హుజురాబాద్ లో ఏమేమి చేస్తున్నారో చిట్టా మొత్తం ఉందని అధికారం శాశ్వతం కాదని, భవిష్యత్తులో దీనికి మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. సురేష్,రాజేష్, నరేష్, రాకేష్ ల మీద కేసులు నమోదు చేశారని అన్నారు. దళిత బంధుపై నిలదీసిన రాజేష్ పై కేసు పెట్టడమే కాకుండా విపరీతంగా కొట్టారని అన్నారు. అధికారం శాశ్వతం కాదని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పని చేస్తున్నట్టు ఉందన్నారు. దళితులను అన్యాయంగా పోలీసులు పిలిస్తే తనకు ఒక ఫోన్ కాల్ చేయాలని, బీఆర్ఎస్ పార్టీ దళితులందరికీ అండగా ఉంటుందన్నారు. దళిత బందుపై వివక్ష చూపిస్తున్న ప్రభుత్వంపై దళితులంతా ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. దళిత సంఘాలన్నీ ఏకమవాల్సిన అవసరం ఉందని, దళిత బంధు కోసం ముక్తకంఠంతో పోరాడాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,హుజురాబాద్ నియోజకవర్గ దళిత నాయకులూ దళిత బంధు సాధన సమితి నాయకులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# డిసెంబర్ 15న చౌటుప్పల్ లో సిపిఎం గొప్ప బహిరంగ సభ

## ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో వేలాదిమందితోగొప్పబహిరంగ సభ జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు.సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సిపిఎం శ్రేణులు,శ్రేయోభిలాషులు సబ్బండ వర్గాల ప్రజలతో పెద్ద ఎత్తున బహిరంగ నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.ఈ బహిరంగ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బీవి రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



జూలకంటి రంగారెడ్డి హాజరు అవుతారు అని వారు అన్నారు.ఈ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.మహాసభల విజయవంతం కోసం ఇప్పటికే సిపిఎం శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు అని వారు తెలిపారు.అదేవిధంగా ఈనెల 8,9 తేదీలలో అన్ని మండలాల్లో బైక్ ర్యాలీలు,10,11 తేదీలలో జీపు ప్రచారం 14న జిల్లా వ్యాప్తంగా ఎర్రజెండాలు ఎగరవేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ బహిరంగ సభలో జిల్లా పెండింగ్ సమస్యలపై నాయకుల ఉపన్యాసాలు ఉంటాయని,ఈ మహాసభలో భవిష్యత్ ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు.వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పాండు,జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగిస్వామి,మాయకృష్ణ,రాచకొండరాములమ్మ, బోలగాని జయరాములు,ఎంఏ ఇక్బాల్,రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిపిఎంమండల కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య,గాడి శ్రీనివాస్,దూపటివెంకటేష్,వేములభిక్షం, ప్రజాసంఘాల నాయకులు బోడ భాగ్య,లావుడ్య రాజు,లలిత,వనంరాజు,కొండాపురంయాదయ్య, కొండ అశోక్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు గురుకుల పాఠశాలలు పూర్తి నిర్లక్ష్యానికి

## గురవుతున్నవి:తుంగ బాలు బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు







యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

తుర్కపల్లి మరియు బొమ్మలరామారం మండలాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకుల మరియు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలనుపరిశీలించినబిఆర్ఎస్విరాష్ట్రఉపాధ్యక్షులు తుంగ బాలు.కాంగ్రెస్ ప్రభుత్వలో ప్రభుత్వ పాఠశాలలు గురుకుల పాఠశాలలు పూర్తి నిర్లక్షానికి గురైతున్నవి.ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దాదాపు 50 మంది విద్యార్థులు చనిపోవడం కాంగ్రెస్ పార్టీ చేతగానితనానికి నిదర్శనం.
విద్యార్థులకు కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా పెట్టలేని అసమర్థ కాంగ్రెస్ పాలనలో ఇంకా ఎంతమంది బలి కావాలి అని మండిపడ్డ బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు ర్యాకల రమేష్,పెద్దతండా మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్,మరియు బిఆర్ఎస్వి నాయకులు గుళ్ళని వెంకటేష్,జూకంటి శ్రీకాంత్,బాల్ సింగ్,భాస్కర్ నాయక్,నిఖిల్,బాలునాయక్తదితరులుపాల్గొన్నారు.

# పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి :డిఎస్పీ తిరుపతి రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2

మహబూబాబాద్ జిల్లా మండల్ పోలీస్ స్టేషన్ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతిరావు తెలిపారు.
వార్షికతనిఖీల్లో భాగంగా ఈరోజు మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ను మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతిరావు తనిఖీ చేశారు.
ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు, సిబ్బందిని



అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను సబ్ ఇన్స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను అయన పరిశీంచారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPSగారు ఆదేశాలమేరకు మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడం జరిగింది అన్నారు. ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే అధికారుల నుండి క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలిపారు.
ఈ తనిఖీల్లో తో రూరల్ సీఐ సరవయ్య, ఎస్.ఐ దీపిక తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దుబ్బ మల్లిఖార్జున స్వామి నీ దర్శించుకున్న హుజురాబాద్ శాసనసభ్యులు

## పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)

జమ్మికుంట పట్టణం ధర్మారం (జమ్మికుంట)లో సోమవారం రోజు జరిగిన దుబ్బ మల్లిఖార్జున స్వామి వారి జాతరలో హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మరియు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణమోత్సవ కార్యక్రమంలో పాల్గొనిభక్తులతోకలిసిపండుగఆనందాన్ని పంచుకున్నారు.
ఈ సందర్భంగా వీరిద్దరూ మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సులతో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.
జాతర ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# పంట కాలువ పరిశీలించిన సిపిఐ సిపిఎం బృందం.

## -సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో కోరిన నాయకులు.

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మంజిల్లా,
జనసముద్రం న్యూస్, డిసెంబర్ 2:

రాపల్లి, గన్నవరం గ్రామాల రైతుల మాగాణి భూములలోని పంట కాలువను సిపిఐ, సిపిఎం బృందం సోమవారం పరిశీలించారు. ఆయా రైతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం మండల కార్యదర్శులు ఆనందరావు కిలారి సురేష్ లు మాట్లాడుతూ... రాపల్లి, గన్నవరం గ్రామాల రైతులు పంటల సాగుకు ప్రధాన కారణమైన వైరా ఆయకట్టుకు చెందిన తుమ్మల చెరువు బంధం కాలువ ముఖ్యమైనది అన్నారు. కానీ గత కొంత కాలంగా ఈ కాలువ ఏటువంటి మరమ్మత్తులకు నోచుకో పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ మొత్తం వివిధ రకాల జాతి గడ్డితో నిండిపోయి పూడికతీత లేకపోవడంతో అధ్వాన పరిస్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సుమారు 300 ఎకరాల పంట భూములకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఇరు గ్రామాల రైతుల ఉపయోగపడే పంట కాలువకు సిమెంటుతో శాశ్వత మరమ్మత్తులు చేసి ఆదుకోవాలని పై సమస్యలతో కూడిన వెళితే పత్రాన్ని ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము కుమార్, సిపిఐ, సిపిఎం నాయకులు ఆకెన పవన్, గుగులోతు నరేష్, నల్లమల నాగేశ్వరరావు, ఏనుగు రవికుమార్, కుడుముల కృష్ణారెడ్డి, ఎర్రమల శ్రీనివాస్ రెడ్డి, గుంపుల జయరాజు, ఇరుగు బాబు, ఏనుగు చిన్నబ్బాయి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం) పార్టీ లో చేరిక

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాజీ నాయకులు భూక్య లక్ష్మణ్ ఈరోజు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (చంద్రన్న వర్గం) పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదార్ మాట్లాడుతూ.. కామ్రేడ్ భూక్య లక్ష్మణ్ పార్టీలో గతంలో పూర్తి కాలం కార్యకర్తగా రైతు కూలి సంఘం మండల కార్యదర్శిగా పనిచేశారు. ఈ మధ్యకాలంలో అన్వర్యా కారణాల వలన పార్టీకి దూరంగా ఉండడం జరిగింది. మరలా ఈ రోజున తిరిగి పార్టీలో చేరడం చాలా ఆహ్వానించదగ్గ విషయం. కనుక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజకీయ సిద్ధాంత వెలుగులో పనిచేస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతిఘటన ఉద్యమాలను ప్రజా పోరాటాలను ఈ జిల్లాలో నిర్వహిస్తుంది. ఈ ప్రజా పోరాటాలను చూసి జిల్లాలో అనేకమంది ఇతర పార్టీల




నుండి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ (చంద్రన్న వర్గం) పార్టీలో చేరడం కోసం ముందుకొస్తున్నారు. భవిష్యత్తులో జిల్లాలో అనేక ప్రజా సమస్యలపై అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం ఐక్యంగా కలిసికట్టుగా పనిచేసే పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సనప కొమ్మయ్య, ఎస్ కే బాబన్న, ఉపేందర్, నాయకులుభాస్కర్రెడ్డి,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఖో ఖో కెప్టెన్ నూకల వైశాలిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



దామరచర్ల మండలం.డిసెంబర్ 2.
(జనసముద్రం న్యూస్):

జూనియర్స్ తెలంగాణ రాష్ట్ర ఖో ఖో కెప్టెన్ నూకల వైశాలి ముదిరాజ్ ని మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు,అనంతరం వారు మాట్లాడుతూ 24-11-2024 నుండి 29-11-2024 వరకు ఉత్తరప్రదేశ్ అలీగడ్ లో జరిగిన 43వ ఖో ఖో జూనియర్స్ టోర్నమెంట్ లో మిర్యాలగూడ నియోజకవర్గం నుండి ఖో ఖో తెలంగాణ రాష్ట్ర బాలికల కెప్టెన్ గా ఎంపిక అయినందుకు నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు,
మంచి ప్రదర్శన చేసిన నూకల వైశాలి ముందు ముందు జాతీయ స్థాయిలో ఆడి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు,
అలాగే ఆడపిల్లలు క్రీడలలో మరియు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వైశాలి లాంటి క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం నుండి మరియు మా నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా తమ వంతుగా కృషి చేస్తానని అన్నారు,అనంతరం గత 15 సంవత్సరాల నుండి నియోజకవర్గంలో 50 మంది ఖో ఖో క్రీడాకారులను జాతీయ స్థాయిలో ఆడే విధంగా తయారు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అసోసియేషన్ ఖో ఖో జిల్లా కోచ్ నూకల నాగేశ్వరరావు ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొని నూకల వైశాలిని అభినందించారు.

# వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు - చైల్డ్ వెల్ఫేర్ కమిటీ

## సభ్యులు, ప్రముఖ సామాజికవేత్త డా: పరికి పండ్ల అశోక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో డోర్నకల్ లో మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణా శిబిరం ప్రారంభం డోర్నకల్ లోని సుభాష్ నగర్ లో కల్వరి ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఎఫ్.ఎం.ఎం. సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహకారంతో నిరుపేద మహిళలకుఉచితమగ్గంశిక్షణకార్యక్రమంప్రారంభించారు.
డాక్టర్ డేవిడ్ ఇలియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ అశోక్, ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ తో కలిసి పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ అనేది చాలా ఉపయోగకరంగా ఉంటుందని,సద్వినియోగ పర్చుకొని మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలని కోరారు. మహిళలకు ఏ బాధ్యత అప్పగించిన నిబద్దతితో పని చేస్తారని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, కాబట్టి ఈ యొక్క శిక్షణను పూర్తిస్థాయిలో వినియోగించుకొని దాని



ఫలితాలు సాధించాలని కోరారు .
ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ డేవిడ్ మరియు శైలజ, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ ఎం అజయ్ కుమార్, స్టెఫిలారెన్స్ మరియు ఫీల్డ్ కోఆర్డినేటర్లు జి. సమర , ఎన్.శిరీష అమర్ తదితరులతో పాటు 60 మంది నిరుపేద మహిళలు పాల్గొనగా,శిక్షణా కార్యక్రమంలో భాగంగా హాజరైన మహిళలకు 30 వేల రూపాయల విలువైనమగ్గంవర్క్ సామాగ్రిని ఉచితంగా అందజేయడం జరిగింది.

# నాడు మొక్కలు.. నేడు వృక్షాలు

## హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇందిరా నగర్ కు చెందిన దైద వెంకన్న ప్రజా హృదయం స్వచ్ఛంధ సంస్థను స్థాపించి పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసి రాబోయే భావితరాల కోసం ఎన్నో కష్టాలను అదిగా మించి తన పిల్లలను ప్రభుత్వ పాటశాలలోనే చదివిస్తూ.16 సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటుకుంటు నాటిన మొక్కల రక్షణ కోసం ట్రీ గార్డులు పెట్టి.నీరు పోస్తూ బ్రతికించి ఇప్పటి వరకు 16 లక్షలకు పైగా మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా చేశారు. దినిలో భాగమే ఈ వృక్షాలు పాత కలెక్టర్ ఆఫీస్. ఇందిరా నగర్ ఇండ్లల్లో కు వెళ్ళుతే రోడ్ల కు ఇరు వైపులా ఒక వెయ్యి వృక్షాలు దర్శనం ఇస్తాయి. తను చేస్తున్న కృషికి వెంకన్నను అదర్శంగా తీసుకుని ఎంతో మంది మొక్కలు నాటుతున్నారు. అలాగే చేసిన సేవలకు ప్రభుత్వంతో పాటు. ఎంతో మంది ప్రముఖులు.




సంస్థలు వెంకన్నను సత్కరించారు.

# బుగ్గలో భక్తిశ్రద్దలతో పొలిపాడ్యమి వేడుకలు



జనసముద్రం దినపత్రిక డిసెంబర్ 2,

బెల్లంపల్లి మండలంలోని కన్నాల శ్రీ బుగ్గరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మహిళా భక్తులు పొలిపాడ్యమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బుగ్గ ఆలయ అన్నదాన ట్రస్టు చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో ప్రమిదలను వెలిగించి కోనేటిలో వదిలారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, రుద్రాభిషేకం, ఇతర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాలక్షేప మండపంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## విజయోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్దాం

**- చొప్పదండి నియోజకవర్గం నుండి పెద్దపల్లికి దండుగా తరలిరావాలి**
**- ప్రభుత్వ సంక్షేమ పథకాలే మన నినాదం**
**- గ్రామస్థాయి ప్రతీ కార్యకర్త బాధ్యతతో తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేద్దాం**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి(జనసముద్రం న్యూస్): గంగాధర మండలం మధుర నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 4వ తేదీ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ఆశాదీపం రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నుండి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే నిదానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.


## మాచర్ల గ్రామంలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2
మహబూబబాద్ జిల్లా గూడూరు మండలం మాచర్ల గ్రామంలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్, విజయ శ్రీ హాస్పిటల్, వీరన్న దంత వైద్యశాల సౌజన్యంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఇలాంటి ఏజెన్సీ ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న బిగ్ టీవీ యాజమాన్యానికి ధన్యవాదాలు. మాచర్ల గ్రామ ప్రజలు మాట్లాడుతూ బిగ్ టీవీ వారు మహబూబాబాద్ జిల్లాలో, మండల, గ్రామాలలో ఇలాంటి క్యాంపులు నిర్వహించి, రోగులకు ఉచితంగా సేవలు అందించే మంచి చేయాలని, ఈ విధంగా బిట్టి వారు క్యాంపులు నిర్వహిస్తుంటే వారికి మరియు వారికి సహాయం చేస్తూ క్యాంపులు నిర్వహిస్తున్న శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంట్రీ హాస్పిటల్, విజయ శ్రీ హాస్పిటల్, వీరన్న దంత వైద్యశాల ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ లయన్ రోయ్యారు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రటరీ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి నాయక్, డాక్టర్ కవిత, బిగ్ టీవీ జిల్లా స్టాఫ్ యశ్వంత్, వీడియో గ్రాఫర్



వీరేందర్, గూడూరు మండల రిపోర్టర్ యాకన్న, విజయ శ్రీ హాస్పిటల్ డాక్టర్ విజయ శ్రీ , వీరన్నదంత వైద్యశాల డాక్టర్ వీరన్న నాయక్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజర్ ధరావత్ బాలు నాయక్, పి ఆర్ ఓ భూక్యా మోహన్ నాయక్, నేత్ర సహాయ వైద్యులు అంగోత్ అఖిల్ నాయక్, జిఎన్ఎమ్ వంకుడోతు వెన్నెల, సూపర్వైజర్ వాంకుడోత్ రమేష్ పవర్, మాజీ సర్పంచ్ పూణెం మనీచందన, ఎమ్ఎల్ హెచ్.పి డాక్టర్ రాజకుమార్, పంచాయతీ సెక్రెటరీ రమేష్, ఏఎన్ఎం కమలమ్మ, ఆశ కవిత, జిఎన్ఎమ్ వాంగ్దోత్ వెన్నెల, కందిపాటి సతీష్, తావ్యారియా తండా, నంద్యా తండ, ఇప్పల్ తండా, పాత మాచర్ల, కొమరం భీమ్ నగర్ తదితర గ్రామస్తులు ప్రజలు వచ్చి విజయవంతం చేశారు.

## గుర్రాలదండి రోడ్డు మొత్తం గుంతలమయం



**-ధరావత్ రాజు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు**
**-గ్రామ డ్రైనేజీ నీళ్లు ఇళ్లల్లోల మధ్యల వదిలేయడంతో మురికి వాసన విష జ్వరాలతో ప్రజలు అవస్థలు**

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం గుర్రాలదండిలో సోమవారం రోజున ధరావత్ రాజు నాయక్ లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు మొత్తం గుంతల మయమై చిన్న వర్షానికి చెరువుల రోడ్డు మారి రోజు ఎన్నో యాక్సిడెంట్లు అవుతూ నన్న ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాధుడే లేడు గ్రామ అధికారులకు,పాలకులకు ఎమ్మెల్యేకి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోని దుస్థితి గుర్రాల దండి గ్రామంలో లంబాడీలు,దళితులు వెనకబడ్డ కులాలు ఉన్నారన్న చిన్నచూపుతో ఈ ఊరి అభివృద్ధిని నోచుకోని పరిస్థితి గ్రామ డ్రైనేజ్ వాటర్ ని ఊరి నడుమ ఇళ్ల మధ్యలో వదిలేశారు.దయచేసి ఇప్పటికైనా మరుమత్తులు చేసి సీసీ రోడ్డు 500 మీటర్లు పొడవునా గ్రామ పొడుగున రోడ్డును వేయాలి.రోడ్డు పక్కన ఉన్న ఇళ్లలో దుమ్ము ధూళితో ఇంట్లో ఉండలేని పరిస్థితి,గ్రామ డ్రైనేజీ నీళ్ల గ్రామ నడి ఇల్లల్లో మధ్యలో వదిలేస్తే మురికి వాసనతో దోమలు పందులతో విష జ్వరాలతో నన్న అవస్థలు పడతా ఉన్నారు.డ్రైనేజ్ నీళ్లను మూసి వరకు వేయాల్సిందిగా కోరారు.

## రెండొవ నేషనల్ లెవెల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ ఎదురుగట్ల నక్షత్ర.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ డిసెంబర్ 2: రెండొవ నేషనల్ లెవెల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ 2024 ఈ రోజు హనుమకొండ లో జరిగింది దీనిలో భాగంగా సీనియర్ కరాటే మాస్టర్ భూసారపు బాపూరావు ఆధ్వర్యంలో సెంటర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ శాంతినగర్ నుండి పలువురు విద్యార్థులు వెళ్లడం జరిగిందికటాస్విభాగంలోఉత్తమప్రతిభకనబరిచినందుకు గాను ఫైనల్ లెవెల్ లో గోల్డ్ మెడల్ 'ఎదురుగట్ల నక్షత్ర గెలుపొందడం జరిగింది గోల్డ్ మెడల్ రావడం పట్ల శాంతినగర్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి కరాటే మాస్టర్ భూసారపు బాబురావు ప్రశంసించడం జరిగింది



## పది రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు : రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.





జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,టేకులపల్లి మండలంలోబీటి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పది రోజుల్లోఇందిరమ్మగృహాలుమంజూరుకార్యక్రమంచేపడు తున్నామన్నారు.
దీనిలో భాగంగా ముందుగాఇళ్ల స్థలం ఉన్న అర్హులైన పేదలకుఇల్లు కట్టుకునేందుకుగాను 5 లక్షల రూపాయలు అందించనున్నట్లుపేర్కొన్నారు.
ఈకార్యక్రమంలోఇల్లందుశాసనసభ్యులుశ్రీకోరంకనకయ్య , ప్రభుత్వ అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి

**- చొప్పదండి మున్సిపల్ వారు పట్టించుకోవడం లేదు**
**- చొప్పదండి పట్టణ 13వ వార్డులో పురాతన మంచినీటి వాటర్ ట్యాంకుకు మరమ్మత్తులు చేయించాలి**
**- ట్యాంకు క్రింద ఉన్న చెట్లు తొలగించాలి**
**- జిట్ట కుమార్**



చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి మునిసిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో గల మంచినీటి వాటర్ ట్యాంక్ కింద ఉన్న టేకు చెట్లు తొలగించాలని, శిథిలావస్థలో గల ట్యాంకు మరమ్మత్తులు చెయించాలని జిట్ట కుమార్ ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత 25 సంవత్సరాల కిందట గ్రామపంచాయతీ కాలంలో వాటర్ ట్యాంక్ కింద టేకు చెట్టు పెట్టడం జరిగింది. ట్యాంకు ఏ క్షణాన కులుతుందో తెలియదు, చుట్టూ చెట్లు ఏపుగా పెరిగి చుట్టూ ఉన్న ఇండ్లలోకి చెట్టు కొమ్మలు చేరి ఆకులు కాయలు రాలుతున్నాయి అలాగే టేకు చెట్ల కొమ్మలపై కాకులు నివాసం ఏర్పరచుకొని నీటిలో కాకులు రెట్టలు వేస్తూ అలాగే చెట్లపై కోతులు గుంపులు గుంపులుగా చేరి ఇండ్లలో వంట సామగ్రి ధాన్యాలు చిందరవందనం చేస్తున్నాయి వెంటనే ప్రజల ఇబ్బందులు గుర్తించి వాటర్ ట్యాంకు మరమ్మత్తులు చేసి లేదా ట్యాంకును తొలగించి నూతన ట్యాంకు నిర్మాణం చెయ్యాలని



కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి ప్రజావాణిలో జిట్ట కుమార్ దరఖాస్తు ఇవ్వడం జరిగింది

## ఆల్ఫోర్ నరేందర్ రెడ్డి కి కనివిని ఎరుగని రీతిలో పట్టభద్రుల మద్దతు

. (జనసముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి) హుజురాబాద్: హుజురాబాద్ పట్టణంలోని ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల బరిలో నిలిచిన డాక్టర్ వి .నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల మద్దతు తెలిపి గెలిపించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అయినా డాక్టర్ వి నరేందర్ రెడ్డి పిలుపుమేరకు ఆత్మీయ సమ్మేళనం కొరకు కరీంనగర్లో చేపట్టిన ఆత్మీయ సమ్మేళన బహిరంగ మీటింగ్ కొరకు నాలుగు జిల్లాలలోని పట్టభద్రులు బైకు ర్యాలీలో పాల్గొని కరీంనగర్లో తలపెట్టిన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసినారు. ఈ మీటింగ్ లో సుమారు 5000 మంది పట్టభద్రులు పాల్గొన్నారు.

దీనిలో భాగంగా నరేందర్ రెడ్డి మీరు గనక నన్ను ఆశీర్వదిస్తే నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని వెల్లడించారు అదేవిధంగా కరీంనగర్ ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దుతాను. నిరుద్యోగ యువతీ యువకులకు ఫ్రీగా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి కోచింగ్ లెఫ్ట్ ఇస్తానని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా



317 జీవోతో ఉద్యోగ ఇబ్బందులను ఎదుర్కొంటానని వారి స్థానికతను ఆధారం చేసుకుని జిల్లాలకు బదిలీ అయ్యేవిధంగా మాట్లాడి ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని అదేవిధంగా ప్రభుత్వ రంగంలో వివిధ ఖాళీల ఉద్యోగ భర్తీ విషయంలో నా వంతు కృషి చేస్తానని, ప్రైవేట్ లో చేసే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు జారీ చేస్తానని, అదేవిధంగా నిరుపేదలైన విద్యార్థులకు ప్రతి యువకులకు స్టడీ మెటీరియల్ తో పాటు పాఠ్యపుస్తంగాలను అందజేసేటట్లు కృషి చేస్తాను. చదువుకున్న ప్రతి ఒక్కరి కి ఉద్యోగ భద్రత కల్పించాలని బాధ్యత తనపై ఉందని నిజాంబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలు సిద్ధమవుతున్న యువతకు నెల రోజులపాటు భోజనం సదుపాయం కల్పిస్తానని వెల్లడించారు పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత కోచి సెంటర్లను నెల కల్పుతానని పేర్కొన్నారు.

ఈ ర్యాలీలో హుజురాబాద్ యువతీ యువకులు బైక్ ర్యాలీలో అనేకమంది పాల్గొని వారి యొక్క మద్దతును విఎన్ఆర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి,కర్ర శ్రీధర్ రెడ్డి, రవి కిరణ్ రెడ్డి, ఉమా శంకర్, మట్టేల సంపత్, మహేందర్ శ్రీకాంత్ రెడ్డి,రాజు, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పట్టభద్రులు పాల్గొన్నారు.



# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఖమ్మం జాయింట్ కలెక్టర్ కి మెమరండం అందుచేత

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్,డిసెంబర్ 2: మండల కేంద్రంలో ఉన్న మూడు మద్యం దుకాణాలలో మద్యం అధిక రేట్లను అరికట్టాలి, బెల్టు షాపులను నియంత్రించాలి కోరుతూసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఖమ్మం జాయింట్ కలెక్టర్ కి మెమరండం ద్వారా సమస్యను వివరించడం జరిగింది. బోనకల్లు మండల కేంద్రంలో, గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులు ద్వారా నిరంతరాయంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. నాలుగైదు గ్రామాల కలిపి ఒక సెంటర్ ని ఏర్పాటు చేసుకుని అక్కడ నుండి గ్రామాలకు సప్లై చేస్తున్నారు సిండికేట్ ముఠా నిత్యం బెల్టు షాపులు అందుబాటులో ఉండటం వల్ల, ఉదయం పూట గ్రామాల్లో యువకులు తాగుతున్నారు. చివరికి చిన్న పిల్లలు కూడా తాగుడికి అలవాటు పడి సారాకు బానిసలు



అవుతున్నారు. అనారోగ్య పాలవుతున్నారు. దానితోపాటు ఆర్థికంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా మహిళల ఇబ్బందులు వర్ణాతీతంగా ఉన్నాయి. మండల కేంద్రం నుండి పెద్ద ఎత్తున గ్రామాలకు మద్యం సప్లై చేస్తూ ప్రతి బాటిల్ పై ఎమ్మార్పీ రేట్లు కంటే అధిక ధర 20, రూపాయలు ఎక్కువగా విక్రయిస్తూ, మళ్లీ గ్రామస్థాయిలో 20 నుండి 60 రూపాయలు వరకు అధిక రేట్లుకు, అమ్ముతూ నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. విచ్చలవిడి బెల్టు షాపులను రద్దుచేయాలి, మండలంలో అన్ని గ్రామాలు తిరిగి పరిశీలన చేయగా 263 బెల్టు షాపుల ద్వారా దందా నడుస్తుంది. ఎమ్మార్పీ రేట్లు కంటే అధిక ధరలకు మద్యం, అమ్ముతూ ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తున్న సిండికేట్ వ్యాపారస్తులపై చర్యలు తీసుకొని లిక్కర్ మాఫియాను అరికట్టాలని, నిత్యం గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ పోలీసులు, అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలి. స్థానిక అధికారుల దృష్టికి తీసుకుపోయిన సరైన చర్యలు తీసుకోవటం లేదు, కావున బోనకల్ మండలం లో నడుస్తున్న లిక్కర్ మాఫియాని అరికట్టాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి, నాయకులు క్రాంతికుమార్, యాకోబు, రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ సిటీ సెంట్రల్ నందు హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ వారి కార్యక్రమం

( జనసముద్రం న్యూస్ కరీంనగర్) హుజూరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ శ్రీయుత ఏసిపి హుజురాబాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని సిటీ సెంటర్ ఫంక్షన్ హాల్ నందు పోలీస్ డిపార్ట్మెంట్ లోకి నూతనంగా విధుల్లో చేరిన పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్లందరీ కి ఆహ్వానం మరియు అవగాహన కార్యక్రమము మరియు గత కొద్ది రోజులుగా హుజురాబాద్ సబ్ డివిజన్లో పనిచేసి బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆఫీసులందరికి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ను హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి దానిలో శ్రీయుత ఏసిపి హుజురాబాద్ శ్రీనివాస్ జి వారికి సబ్ డివిజన్ పరిధిలోని విధులను



మరియు బాధ్యతలు పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా బదిలీపై వెళ్తున్న వారందరికీ సన్మానం చేయడం జరిగింది కార్యక్రమంలో హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్స్ లు అందరూ హాజరైనారు



పోలీస్ యొక్క సేవలను ప్రజలకు మరింత మెరుగుగా అందివ్వాలని ఉద్దేశంతో నూతనంగా విధుల్లో చేరిన ఆఫీసర్ల అందరికీ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.




# కీర్తిశేషులు బంగారు హేమంత్ కుమార్ పేరున అన్నదాన కార్యక్రమం





జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3 నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ దివంగత బంగారు హేమంత్ కుమార్ జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు అన్నదానం హుజూర్నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల జిప్సీ అనాధ శరణాలయంలో దివంగత బంగారు హేమంత్ కుమార్ జ్ఞాపకార్థం సోమవారం ఆయన తల్లిదండ్రులు బంగారు రవి కుమార్ పద్మజా దంపతులు పేద విద్యార్థులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంగారు రమేష్ శైలజ దంపతులు, పద్మజ దంపతులు, మా శెట్టి కృష్ణయ్య గుండా రాంప్రసాద్, నర్సిరెడ్డి ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి బొడ్డు రమేష్ బాబు, అనాధ నిర్వాహకులు ధనపాల్ లు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి కుటుంబానికిఆర్థిక సహాయం అందజేత

## జన్నారం మండల మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ నాయకులు




ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 02, (జన సముద్రం న్యూస్) జన్నారం:- ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలం రైండ్లగూడ గ్రామానికి చెందిన మురిమాడుగులా ఇషాక్ అనారోగ్య సమస్యతో బాధ పడుతుండగా విషయం తెలుసుకొని, ఖానాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. సోమవారం జాన్సన్ నాయక్ ఆదేశాలనుసారం జన్నారం తాజా మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శెట్టిపల్లి సత్యం, బోర్లకుంట ప్రభుదాస్, అల్లం నరేష్, బాధవత్ సాయికిరణ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, సోమవారం మరిమడుగులా ఇషాక్ ఇంటికి వెళ్లి ఆసుపత్రి ఖర్చులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందాజేశారు. జన్నారం మండలంలో ఆర్థిక ఇబ్బందులతో, నిరుపేదలకు జన్నారం తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ తమకు దోచిన ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, అనారోగ్యంతో సమస్యతో బాధపడుతున్న మురిమడుగులా ఇషాక్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాటి వీరుల ఉత్సవాల్లో పాల్గొన్న జనసేన నాయకులు



జనసముద్రంన్యూస్, డిసెంబర్ 2. పల్నాడు జిల్లా కారంపూడి లో జరుగుతున్న పల్నాటి వీరుల ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు పల్నాటి బ్రహ్మనాయుడు ప్రారంభించిన చాపకూడు సిద్ధాంతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పల్నాడు జిల్లా జనసేన పార్టీ నాయకులు మరియు వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గంధం మల్లయ్య వీర్ల దేవాలయం కి రావటం జరిగింది. అలాగే వారి వెంట పలువురు జనసైనికులు ఉన్నారు.

# శ్రీనగర్ గ్రామంలో రైతు ఆత్మహత్య

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 2, దాచేపల్లి. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో, అశం లింగారెడ్డి (38 సంవత్సరాలు), S/o వెంకటరెడ్డి, శ్రీనగర్ గ్రామం, దాచేపల్లి మండలం, తన అద్దె ఇంటిలో ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడు వ్యవసాయ కూలీగా జీవనం సాగించేవారు. అప్పుల భారం తట్టుకోలేక ఈ ఘోరం జరిగిందని అనుమానిస్తున్నారు. కుటుంబ సభ్యులందరూ నిద్రలో ఉన్న సమయంలో, చివరి గదిలో ఉరివేసుకుని త్య చేసుకున్నారు. మూడేళ్ల క్రితం రామాపురం గ్రామం నుంచి శ్రీనగర్ గ్రామానికి మారి, అద్దె ఇంట్లో నివాసం ఉండి, వ్యవసాయ పొలాలు కౌలు తీసుకుని సాగుచేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారు. దాచేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ కొనసాగిస్తున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram